Follow: @ANNTELUGU

24-01-2025

ANN తెలుగు


# మహా పత్రిక

శుక్రవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 53 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

టాప్ న్యూస్


## రాహుల్ గాంధీకి అస్వస్థత



- వైద్యుల సూచనల మేరకు రాహుల్ ఎన్నికల ప్రచారం రద్దు
- వివరాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్

02

## కూల్చివేతలు పాతబస్తీ నుంచి మొదలు పెట్టాలి



- అధికారులకు స్వేచ్ఛ ఇస్తే ప్రభుత్వాల మనుగడ కష్టం
- హైదరాబాద్ నాకు రాజకీయ జీవితాన్ని ఇచ్చింది
- ఖైరతాబాద్ కే నేను పరిమితం కాదు
- హైదరాబాద్ అంతా నాదే
- ఖైరతాబాద్ ఎమ్మెల్యే వ్యాఖ్యలు

02

## పటాన్ చెరు వివాదంపై పీసీసీ సీరియస్



- టు మెన్ కమిటీ నియమించిన పీసీసీ చీఫ్
- టు మెన్ కమిటీలో విప్ ఆది శ్రీనివాస్, టీపీసీసీ ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డిల నియామకం

03



## కేసీఆర్‌తో తళపతి విజయ్ భేటీ

తమిళనాడు లో రాజకీయ పార్టీ పెట్టిన హీరో విజయ్ గురువారం మాజీ ముఖ్యమంత్రి, గులాబీ దళపతి కేసీఆర్ ను కలిశారు.

# టాలీవుడ్ టార్గెట్‌గా ఐటి

## మూడవ రోజూ కొనసాగిన దాడులు

బడా నిర్మాతలే టార్గెట్‌గా సోదాలు.. లాకర్లను తెరచి మరీ పరిశీలన

దాడులు సాధారణమే అంటున్న టాలీవుడ్ ప్రముఖులు



**హైదరాబాద్, మహా :** టాలీవుడ్ ప్రముఖులే టార్గెట్‌గా టీ సోదాలు జరుగుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా వరుసగా మూడు రోజుల పాటు ఐటీ అధికారులు సోదాలు నిర్వహించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. టాలీవుడ్ బడా నిర్మాతల ఇళ్లు, ఆఫీస్ లపై ఐటీ సోదాలు మూడో రోజూ కొనసాగాయి. అంతే కాకుండా సినీ సంస్థలకు ఫైనాన్స్ చేస్తున్న వారి నివాసాలు, కార్యాలయాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇక పుష్ప డైరెక్టర్ సుకుమార్ ఇంట్లో రెండో రోజు కూడా ఐటీ అధికారులు పత్రాలు పరిశీలించారు. అదే విధంగా నిర్మాత నెక్కంటి శ్రీధర్ నివాసంతోపాటు ఇటీవల విడుదలైన భారీ బడ్జెట్ సినిమాల నిర్మాతల ఇండ్లలో సోదాలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఉదయం ప్రముఖ నిర్మాత దిల్ రాజు తోపాటు మైత్రి మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా కార్యాలయాల్లో అధికారులు ఏకకాలంలో దాడులు చేసిన విషయం తెలిసిందే. బుధవారం కూడా దిల్ రాజు, మైత్రీ మూవీస్ నిర్వాహకులు యెర్నేని నవీన్, యలమంచిలి రవిశంకర్ ఇండ్లు, కార్యాలయాల్లో ఐటీ బృందాలు తనిఖీలు చేశాయి. ఇదిలా ఉండగా, ఐటీ దాడులపై దిల్ రాజు స్పందించారు. ఐటీ సోదాలు నా ఒక్కడిపైనే జరుగడం లేదని, ఇండస్ట్రీ మొత్తం సోదాలు కొనసాగుతున్నాయని తెలియజేశారు. ఐటీ అధికారుల విచారణలో తాను విజయ్‌తో తెరకెక్కించిన వారిసు (వారసుడు) సినిమా రూ. 120 కోట్లు మాత్రమే వసూళ్లు చేసిందని దిల్ రాజు చెప్పినట్టు తెలిసింది. అంతేకాదు విజయ్‌కు రూ.40 కోట్లు రెమ్యునరేషన్ ఇచ్చినట్లు వెల్లడించారని సమాచారం. ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పూడ్చేందుకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు రూ.60 కోట్ల నష్టపరిహారం చెల్లించానని చెప్పినట్టు సమాచారం. సోదాల్లో భాగంగా ఇప్పటికే ఐటీ అధికారులు దిల్ రాజు భార్య తేజస్వినిని బ్యాంక్‌కు తీసుకెళ్లి బ్యాంక్ లాంకర్స్ తనిఖీ చేసిన సంగతి తెలిసిందే.

మిగతా 2లో

# కొత్తగూడెం ఎయిర్ పోర్ట్ ఏర్పాటులో ముందడుగు

## స్థల పరిశీలనకు ఆరుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం పర్యటన



02

- జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు ఆవశ్యకతను కేంద్ర టీమ్‌కు వివరించిన ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి
- చిరకాల వాంఛ నెరవేరబోతుంది - భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- విమానాశ్రయ ఏర్పాటు ద్వారా వాణిజ్య రంగం అభివృద్ధి- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

# తెలంగాణ @2 లక్షల కోట్లు



దావోస్‌లో సీఎం రేవంత్ హిస్టరీ

## తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఇదే అత్యధికం

సీఎం వ్యూహంతో పెట్టుబడుల వెల్లువ..ఏఐహబ్, డేటా హబ్‌గా హైదరాబాద్

కొత్త ఒప్పందాలతో 50వేలకు పైగా ఉద్యోగాలు

తెలంగాణ బడ్జెట్ సైజ్ పెట్టుబడులు సాధించిన సూపర్ సీఎం

గత ఏడాది కంటే 5రెట్లు అధికం.. పట్టుదలతో కార్యదీక్ష.. ఆచరణలో సక్సెస్

*తెలంగాణ దుమ్ము రేపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో చరిత్ర ఎరుగని పెట్టుబడులు సాధించింది. దిగ్గజ కంపెనీలన్నీ తెలంగాణలో పెట్టుబడులకు క్యూ కట్టాయి. ఏకకాలంలో 50వేలకు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలు, అంతకు ఎన్నో రెట్లు పరోక్ష ఉద్యోగాలు కల్పించే కంపెనీలతో ఒప్పందాలు సాధించారు. అద్భుత విశ్వనగరం తెలంగాణకు దిగ్గజ కంపెనీలు జేజేలు పలికాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికత, పట్టుదల, సమయస్ఫూర్తి, అంకితభావం పెట్టుబడిదారుల మనసులు గెలుచుకుంది. అమెజాన్ సంస్థ ఏకంగా 60వేల కోట్ల పెట్టుబడులతో ముందుకు రాగా, సన్ పెట్రో కెమికల్స్ రూ.45,500కోట్ల పెట్టుబడులతో సోలార్ విద్యుత్ రంగానికి తెలంగాణ ను భారీ కేంద్రంగా మార్చబోతున్నది. కంట్రోల్ ఎస్ రూ.10వేల కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. విప్రో, ఇన్ఫోసిస్ ఇలాంటి సంస్థలన్నీ తెలంగాణలో భారీ విస్తరణకు సంసిద్ధతను వ్యక్తం చేస్తూ ఒప్పందాలు చేసుకున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికత, ముందస్తు వ్యూహాలు పెట్టుబడుల ఆకర్షణకు తెలంగాణను కేరాఫ్ గా మార్చాయి.*

**- మహా, హైదరాబాద్**

**సన్ పెట్రో కెమికల్స్** (sun Petrochemicals)
నాగర్ కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో ప్లాంట్లు.
3400 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో విద్యుత్తు.
5440 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు.
రూ.45,500 కోట్ల పెట్టుబడులు... 7,000 ఉద్యోగాలు...

**అమెజాన్ వెబ్ సర్వీసెస్** (aws)
ఏఐ, క్లౌడ్ సర్వీసెస్ డేటా సెంటర్లలో భారీ పెట్టుబడులు..
రూ.60,000 కోట్లు

**కంట్రోల్ ఎస్ (CTRLS)** (CtrlS Asia's Largest Rated 4 Datacenter)
తెలంగాణలో అత్యాధునిక AI డేటాసెంటర్ క్లస్టర్.
400 మెగా వాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్.
రూ. 10,000 కోట్లు, 3,600 మందికి ఉపాధి.

**జేఎస్‌డబ్ల్యూ సంస్థ** (JSW)
రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ - రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలంగా మారనుంది.
రూ.800 కోట్ల పెట్టుబడులు, 200 ఉద్యోగాలు.

**స్కైరూట్ ఏరో స్పేస్** (SKYROOT)
తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు.
రూ.500 కోట్ల పెట్టుబడులు

**మేఘా ఇంజనీరింగ్** (meil)
రాష్ట్రంలో 2160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ ప్రాజెక్టు. అనంతగిరిలో వరల్డ్ క్లాస్ లగ్జరీ వెల్నెస్ రిసార్ట్.
రూ.15000 కోట్ల పెట్టుబడులు.. 5250 మందికి ఉపాధి..

**హెచ్‌సీఎల్ టెక్ సెంటర్** (HCL)
హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్
5000 మందికి ఉపాధి

**విప్రో** (wipro)
హైదరాబాద్‌లో విప్రో కంపెనీ విస్తరణ.
గోపనపల్లి క్యాంపస్‌లో కొత్త ఐటీ సెంటర్.
5,000 మందికి ఉద్యోగాలు

**ఇన్ఫోసిస్** (Infosys)
హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ క్యాంపస్ విస్తరణ...
పోచారంలో ఐటీ క్యాంపస్ లో కొత్త సెంటర్...
రూ.750 కోట్ల పెట్టుబడులు.. 17,000 ఉద్యోగాలు..

**యూనిలివర్ కంపెనీ** (Unilever)
కామారెడ్డి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ యూనిట్. రాష్ట్రంలో బాటిల్ క్యాప్‌లను ఉత్పత్తి చేసే కొత్త తయారీ యూనిట్ ఏర్పాటు..
దాదాపు వెయ్యి ఉద్యోగాలు..

03



# మంత్రి సీతక్క కృషితో పల్లెలకు నిధుల వరద


## గ్రామీణాభివృద్ధికి పెద్ద పీట

రోడ్ల నిర్మాణానికి వేల కోట్ల నిధులు

అటు ఇంజనీర్లకు వాహన సదుపాయం

**మహా:** రాష్ట్రంలోని గ్రామాలన్నింటిలో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీచట వేస్తుంది. గ్రామీణాభివృద్ధి సాఖ మంత్రి సీతక్క కృషితో గ్రామాలన్నీ సకల సౌకర్యాలను సమకూర్చుకుంటున్నాయి. గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కోసం గతంలో రూ. 2682.95 కోట్లను మంజూరు చేయించుకున్న సీతక్క తాజాగా మరో రూ. 2773 కోట్లను మంజూరు చేయించుకుంది.

మిగతా 2లో



## పోలీసుల అదుపులో కర్కశ భర్త

మిగతా 2లో

# సీపీఎం రాష్ట్ర కార్యదర్శి రేసు

## ఈసారి కొత్త నేతకు ఛాన్స్

తమకు ఇవ్వాలని నల్లగొండ నేతల పట్టు



**మహా:** సీపీఎం రాష్ట్ర కార్యదర్శి రేసు మొదలైంది. ఈ రేసులో దక్షిణ, ఉత్తర తెలంగాణ నేతలు పోటీ పడుతున్నారు. తమకు అవకాశం ఇవ్వాలని దక్షిణ తెలంగాణ నేతలు కోరుతుంటే.. ఉత్తర తెలంగాణ నేతలు తామూ రేసులో ఉన్నామంటున్నారు. ఇంతకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి రేసులో ముందున్నది ఎవరు? ఎవరికి పార్టీ పెద్దల ఆశీస్సులున్నాయి? అనేదానిపై ప్రస్తుతం ఆసక్తిగా మారింది. సీపీఎం రాష్ట్ర పార్టీ కొత్త కార్యదర్శి వచ్చే సమయం ఆసన్నమైంది. ఈ పదవీకి గతంతో పోల్చితే ఈసారి పోటీ ఎక్కువగా ఉంది. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఈసారి ఆశావహులు ఎక్కువమంది కనిపిస్తున్నారు.

మిగతా 2లో



## రిషద్ ప్రేమ్‌జీతో సీఎం రేవంత్ భేటీ

### హైదరాబాద్‌లో విప్రో కొత్త సెంటర్ 5 వేల మందికి ఉద్యోగాలు

**హైదరాబాద్, మహా:** దావోస్‌లో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతోంది. విప్రో ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ రిషద్ ప్రేమ్‌జీతో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. తెలంగాణలో పెట్టుబడులకు గల అవకాశాలపై రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. హైదరాబాద్‌లోని గోపన్‌పల్లిలో కొత్త సెంటర్ ఏర్పాటుకు విప్రో అంగీకారం తెలిపింది. మూడేళ్లలో సెంటర్ పూర్తిచేస్తామని వెల్లడించింది. విప్రో కొత్త సెంటర్ ద్వారా 5 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు తెలిపింది.

# కూల్చివేతలు పాతబస్తీ నుంచి మొదలు పెట్టాలి

### అధికారులకు స్వేచ్ఛ ఇస్తే ప్రభుత్వాల మనుగడ కష్టం

### హైదరాబద్ నాకు రాజకీయ జీవితాన్ని ఇచ్చింది

### ఖైరతాబాద్ కే నేను పరిమితం కాదు.. హైదరాబాద్ అంతా నాదే

### ఖైరతాబాద్ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, మహా :** ఫుట్‌పాత్ కూల్చివేతలపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరోసారి సీరియస్ అయ్యారు. ఫుట్‌పాత్ కూల్చివేతలు మొదలు పెట్టాలంటే ఓల్డ్ సిటీ నుంచి మొదలు పెట్టాలంటూ వ్యాఖ్యలు చేశారు. ఏ ప్రభుత్వం అయినా అధికారులకు స్వేచ్ఛను ఇస్తే ఆ ప్రభుత్వాలకు మనుగడ ఉండదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారులు ఒకచోట పనిచేస్తూ బదిలీలతో మరోచోటకి వెళ్తారు, కానీ ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా స్థానిక ప్రజాప్రతినిధులను ఆశ్రయిస్తారన్నారు. తాను పుట్టింది, పెరిగింది, రాజకీయ జీవితాన్ని ఇచ్చింది హైదరాబాదే అని అన్నారు. తనకు రాజకీయం ఇచ్చింది హైదరాబాద్ కాబట్టి తాను ఖైరతాబాద్ నియోజకవర్గానికే పరిమితం కాదని, హైదరాబాద్‌లో ఎక్కడ ప్రజలకు ఇబ్బంది వచ్చినా దానం ముందుంటాడని స్పష్టం చేశారు. గతంలో తాను హైడ్రా విషయంలో మాట్లాడినా.. ఇప్పుడు ఫుట్‌పాత్‌ల విషయంలో మాట్లాడుతున్న అంటే అది ప్రభుత్వానికి చెడ్డపేరు రావొద్దనేదే తన అభిప్రాయమని చెప్పుకొచ్చారు. ఇటీవల మాదాపూర్‌లో ఫుట్‌పాత్‌లపై కుమారి ఆంటీని వేధిస్తున్నప్పుడు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఆమె జోలికి పోవొద్దని అధికారులకు ఏ విధంగా ఆదేశాలు ఇచ్చారో.. ఇప్పుడు ఫుట్‌పాత్ ఆక్రమణల కూల్చివేతల్లో కూడా ముఖ్యమంత్రి అదే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కూల్చివేతలపై అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

పేద ప్రజల జీవనాధారాన్ని అధికారులు ధ్వంసం చేస్తున్నారన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు చేసే పనుల వల్ల ప్రజల మధ్య తాము తిరగలేక పోతున్నామంటూ వ్యాఖ్యలు చేశారు. పేదల ఇండ్లను అధికారులు తొలగించడం సరైంది కాదన్నారు. ఓల్డ్ సిటీలో అక్రమ నిర్మాణాలు వారికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మొదలు పెడితే అక్కడి నుంచే తొలగింపులు చేయాలన్నారు. అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని ఎమ్మెల్యే అన్నారు. ‘‘నాకు నిద్ర ఉండడం లేదు... అక్కడ కూల్చివేస్తున్నారు... ఇక్కడ కూల్చివేస్తున్నారు అని పేదలు ప్రతి రోజు నా దగ్గరకు వస్తున్నారు. పేద ప్రజల శాపనార్థాలు ప్రభుత్వానికి మంచిది కావు, బస్తీలో పేద ప్రజల ఇళ్ళు, షాప్‌లు కూల్చివేస్తే ప్రభుత్వానికి మంచిది కాదు. బ్యూరో క్రట్స్ ఇష్టానుసారంగా వ్యవరిస్తున్నారు. ఖైరతాబాద్, చింతల్ బస్తీలో దశబ్దాలుగా షాపులు, హోటల్స్ పెట్టుకొని బతుకుతున్న వారి షాపులను ఆపరేషన్ రూప్ పేరుతో కూల్చివేస్తే ఎలా? ఆపరేషన్ రూప్ ముందు ఓల్డ్ సిటీలో చేయండి’’ అంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం జీహెచ్‌ఎంసీ అధికారులపై దానం సీరియస్ అయిన విషయం తెలిసిందే. ఆపరేషన్ రోప్‌లో భాగంగా చింతల్‌బస్తీలో అక్రమ నిర్మాణాలను గుర్తించిన జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు వాటిని కూల్చివేసే పనిలో పడ్డారు. ట్రాఫిక్ పోలీసులతో కలిసి అక్రమాలను కూల్చివేసేందుకు సిద్ధమయ్యారు. అయితే జీహెచ్‌ఎంసీ అధికారుల వైఖరిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈవిషయాన్ని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే అక్కడకు చేరుకుని హల్‌చల్ చేశారు. జీహెచ్‌ఎంసీ అధికారులకు ధమ్కీ ఇచ్చారు. ఎక్కడి నుంచో ఇక్కడకు బతకడానికి వచ్చి.. ఇక్కడున్న తమను బతకనియ్యరా అంటూ మండిపడ్డారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతలను ప్రభుత్వానికి చెందిన ఎమ్మెల్యే అడ్డుకుంటున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# కొత్తగూడెం ఎయిర్ పోర్ట్ ఏర్పాటులో ముందడుగు



**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 23, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసుల చిరకాల వాంఛ అయిన కొత్తగూడెం విమానాశ్రయ ఏర్పాటుకు ముందడుగు పడింది. గురువారం కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయడానికి అనువైన స్థల అధ్యయనానికి కేంద్రం నుండి ఏరో ప్లానింగ్ అధికారి అబ్దుల్ అజీజ్, ఆర్కిటెక్చర్ అధికారి మొహమ్మద్ సాకిబ్, ఆపరేషన్ అధికారి ప్రశాంత్ గుప్తా, సి.ఎన్.ఎస్ అధికారి ఆర్.దివాకర్, ఇంజనీరింగ్ అధికారి సి, మనీష్ జోన్వాల్ మరియు, ఎఫ్ పి డి అధికారి ప్రవీణ్ ఉన్నికృష్ణన్ ఆరుగురు సభ్యులతో కూడిన ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ( ఏ ఏ ఐ ) బృందం కొత్తగూడెం గరీబ్ పేట చుట్టూ సుజాతనగర్, చుంచుపల్లి కొత్తగూడెం మండలాల పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ బృంద సభ్యులకు విమానాశ్రయ ఏర్పాటుకు ఈ స్థలం గుర్తించడానికి గాను గల కారణాలను మరియు జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చిరకాల వాంఛ అని ఇక్కడ ఏర్పాటు చేయడం ద్వారా ఆస్పిరేషన్ జిల్లా అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆయన సభ్యులకు వివరించారు. అనంతరం మ్యాప్ ద్వారా స్థలం యొక్క వివరాలను సభ్యులకు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వాసుల చిరకాల వాంఛ నెరవేరబోతుందని దానికి గాను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల కృషితో ఎయిర్పోర్ట్ స్థాపనకు సాధ్య అసాధ్యాలను పరిశీలించడానికి కేంద్ర బృందం జిల్లాకు వచ్చిందన్నారు. విమానాశ్రయ స్థాపనకు గాను మొత్తం 950 ఎకరాల భూమిని సూచించామని దీనిలో 20 నుండి 30 శాతం పట్టా భూములు, 70 శాతం అవి భూములు ఉన్నాయని తెలిపారు. కేంద్ర బృంద సభ్యులకు విమానాశ్రయం ఏర్పాటు వల్ల జిల్లా కి జరిగే అభివృద్ధి గురించి వివరించినట్లు ఆయన తెలిపారు.

**విమానాశ్రయం అవసరం- ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి**

ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి బృంద సభ్యులతో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయడం వలన ఆంధ్రప్రదేశ్,చత్తీస్గఢ్ రాష్ట్రాలకు అనుసంధానం గా ఉంటుందని ఆయన వివరించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం దేశంలోనే రెండవ ప్రాముఖ్యత కలిగిన రామ మందిరం అని విమానాశ్రయ ఏర్పాటు ద్వారా పర్యాటకం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు.

అనంతరం బృంద సభ్యులకు రెవెన్యూ ఫారెస్ట్ మైనింగ్ విద్యుత్ ఇరిగేషన్ ఇంజనీరింగ్ మరియు సర్వే అధికారులు విమానాశ్రయ ఏర్పాటుకు సూచించిన భూమి అనుకూలతను మరియు పూర్తి వివరాలను బృంద సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా బృంద సభ్యులు విమానాశ్రయ ఏర్పాటుకు స్థల లో ఉన్నటువంటి వనరులు, రహదారులు, మరియు గుట్టలు ఏమైనా ఉన్నాయా, నిర్మాణానికి సాధ్య మరియు అసాధ్యాలను పరిశీలించారు. వ్యూ పాయింట్ ద్వారా మొత్తం స్థలంను వీక్షించి ఫోటోలు తీసుకున్నారు.

## స్థల పరిశీలన తర్వాత సమీక్ష

స్థల పరిశీలన అనంతరం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కేంద్ర బృంద సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా లో విమానాశ్రయం ఏర్పాటు ఆవశ్యకతను పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా బృంద సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో 481 గ్రామపంచాయతీలు 12 లక్షల జనాభా ఐదు నియోజకవర్గాలు మరియు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిపాదనలో ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లా భౌగోళిక స్వరూపాన్ని మ్యాప్ ద్వారా సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాముఖ్యతను వివరిస్తూ జిల్లాలో సీతారామచంద్ర స్వామి దేవస్థానం, పర్ణశాల విశిష్టతను, కిన్నెరసాని జింకల పార్క్, సింగరేణి కోల్డ్ బెల్ట్, రెండు థర్మల్ పవర్ స్టేషన్లు, హెవీ వాటర్ ప్లాంట్, ఐటీసీ పేపర్ బోర్డ్, నవభారత్, ఆయిల్ ఫామ్ ఇండస్ట్రీలు మరియు ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి నెలకొండపల్లిలో బుద్ధ స్తూపం, గ్రానైట్ పరిశ్రమలు ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి మిర్చి మరియు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ప్రపంచ నలుమూలల నుండి జిల్లాకు పర్యటనకు వాణిజ్య అవసరాలకు సభ్యులకు తెలియపరిచారు.


# సీపీఎం రాష్ట్ర కార్యదర్శి రేసు

(మొదటిపేజీ తరువాయి)



వరుసగా మూడు టర్మ్‌లుగా రాష్ట్ర కార్యదర్శిగా తమ్మినేని వీరభద్రం కొనసాగుతూ వచ్చారు. అయితే, పార్టీ నిబంధనల ప్రకారం ఆయనకు మరోసారి కార్యదర్శి అయ్యే అవకాశం లేదు. దీంతో ఒక్క ఛాన్స్ అంటూ చాలామంది సీనియర్లు పావులు కదుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఈసారి సీపీఎం రథసారధి ఎవరనేది చాలా ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఎప్పుడూ లేని విధంగా జిల్లా కార్యదర్శుల ఎన్నిక కూడా రసవత్తరంగా సాగింది. దీంతో సీపీఎం స్టేట్ సెక్రటరీ రేసు మరింత ఉత్కంఠ రేపుతోంది. ప్రతి మూడేళ్లకోసారి సీపీఎం రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తారు. ఆ సభల ద్వారానే రాష్ట్ర కార్యదర్శిని పార్టీ ప్రతినిధులు ఎన్నుకుంటారు. త్వరలో సీపీఎం తెలంగాణ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డిలో జరగనున్నాయి. రాష్ట్ర మహాసభల చివరిరోజున రాష్ట్ర కొత్త సారథిని ఎన్నుకుంటారు. అయితే ఒక వ్యక్తి పార్టీ కార్యదర్శి పదవికి మూడు టర్మ్‌ల కంటే ఎక్కువ కాలం ఉండకూడదనే రూల్ సీపీఎం పార్టీలో ఉంది. ఆ రకంగా చూస్తే ఈసారి కొత్త నాయకుడు ఈ పోస్టులోకి వచ్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గ్రామ కార్యదర్శి నుంచి జాతీయ కార్యదర్శి వరకు మూడుసార్లు మాత్రమే కార్యదర్శి పదవిలో ఉండాలనేది పార్టీ నిబంధన. ప్రస్తుతం తెలంగాణ సీపీఎం రాష్ట్ర కార్యదర్శిగా తమ్మినేని వీరభద్రం ఉన్నారు. పార్టీ నియమం ప్రకారం తమ్మినేని టర్మ్ ముగియడంతో రాష్ట్ర కార్యదర్శి ఎవరు అవుతారనే ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో నెలకొంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అనారోగ్యానికి గురయ్యారు. అప్పటినుంచి ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎస్.వీరయ్య పార్టీ కార్యాలయ బాధ్యతలు చూస్తున్నారు. కొత్త కార్యదర్శి రేసులో పార్టీ సీనియర్ నేతలు ఎస్.వీరయ్య, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఖమ్మం జిల్లాకు చెందిన పోతినేని సుదర్శన్ పోటీ పడుతున్నారు. ఈసారి రాష్ట్ర కార్యదర్శి పదవి పై ఖమ్మం, నల్గొండ జిల్లా నాయకులు ఆశలు పెట్టుకున్నారు. ముఖ్యంగా నల్గొండ జిల్లా నేతలు ఈసారి తమకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తుల విజ్ఞప్తులు చేస్తున్నారు. పార్టీ నిర్మాణంలో తమ జిల్లా పాత్ర ఉందని పార్టీ పదవుల్లో తమకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసారైనా ఛాన్స్ ఇవ్వాలని పట్టుబడుతున్నారు. అయితే ఈసారి జిల్లా కార్యదర్శుల ఎన్నిక రసవత్తరంగా సాగింది. చాలా జిల్లాల్లో జిల్లా కార్యదర్శి ఎన్నిక కోసం ఓటింగ్ వరకు వెళ్లింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక కూడా ఏకగ్రీవం అవుతుందా.? లేక ఇద్దరు ముగ్గురు నేతలు పోటీ ఉంటే ఓటింగ్ జరుగుతుందా అనేది ఆసక్తికరంగా మారింది. మరి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి అయ్యే లక్కీ ఛాన్స్ దక్కేది ఎవరికో చూడాలి.

### ఇదీ ముచ్చట..





# రాహుల్ గాంధీకి అస్వస్థత

### వైద్యుల సూచనల మేరకు రాహుల్ ఎన్నికల ప్రచారం రద్దు

### వివరాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్

ఢిల్లీ - కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్య కారణాలతో ఆయన గురువారం ఢిల్లీ ఎన్నికల ప్రచారాన్ని కూడా రద్దు చేసుకున్నారు. ఢిల్లీలోని ముస్తఫాబాద్ లో రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాల్సి ఉంది. అయితే వైద్యుల సూచనల మేరకు రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ తెలిపారు.



# మంత్రి సీతక్క కృషితో పల్లెలకు నిధుల వరద

(మొదటిపేజీ తరువాయి)

ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కతో గురువారం భేటీ అ.ిన సీతక్క పల్లెల్లో ప్రగతి పనులను పరుగులు పెట్టించేందుకు మరో రూ. 2773 కోట్ల మంజూరు చేయించుకున్నారు. ఇందులో సీఆర్ఆర్ రోడ్ల కోసం రూ. 1419 కోట్లు కాగా ఎంఆర్ ఆర్ నిధులు రూ. 1288 కోట్లు ఉన్నాయి. పీఎం జన్ మన్ రాష్ట్ర వాట రూ.66 కోట్ల ను కూడా ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి మంజూరు చేశారు. జన్ మన్ నిధులతో 25 ఆదివాసీ గుడాలకు బీటీ రోడ్లు రానున్నాయి. తాజాగా మంజూరు చేసిన నిధులతో పల్లెల్లో మౌళిక సదుపాయాలు, బీటీ రోడ్లు, ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం, తండాలు, గూడేల్లో బీటీ రోడ్ల నిర్మాణం ముమ్మరం కానున్నాయి. గ్రామీణాభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు ప్రజా భవన్ లో కలిసి పూల మొక్క అందచేసి సీతక్క ధన్యవాదాలు తెలిపారు., పల్లెల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, సహచర మంత్రులకు కూడా సీతక్క ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణాభివృద్ధికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఎన్నడు లేని విధంగా నిధులు మంజూరు చేసిన పనులు చేయిస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో రూ. 2682 కోట్లు కేటాయించగా, తాజాగా మరో రూ. 2773 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇవే కాకుండా ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రూ.197 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. గతంలో పీఎంజీఎస్ వై కోసం రూ. 110 కోట్లు విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. పల్లెల్లో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌళిక వసతుల కల్పన కోసం వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని నిధులను మంజూరు చేస్తామని, క్షేత్ర స్థాయి పంచాయతీ రాజ్ రూరల్ ఇంజనీరింగ్ అధికారులకు వాహన సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. పనుల పర్యవేక్షణ కోసం ఈఈలు, డిప్యూటీ ఈఈలు, ఎస్ ఈ లకు వాహనాలను కూడా సమకూర్చడం జరిగిందన్నారు. 237 మంది ఇంజనీరింగ్ అధికారులకు రూ. లమారు మూల ప్రాంతాల్లో జరిగే పనుల పర్యవేక్షణకు వెళ్ళేందుకు ఇంజనీర్లు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు.

# పటాన్ చెరు వివాదంపై పీసీసీ సీరియస్

**మహా:** పటాన్ చెరు పాత కొత్త కాంగ్రెస్ నేతల వర్గ పోరు మీద పీసీసీ చీఫ్ సిరియస్ అయ్యారు. పీసీసీ చీఫ్ ఆదేశాల మేరకు పటాన్చేరు పంచాయితీ మీద టు మన్ కమిటీ గాంధీ భవన్ ఇంచార్జ్ వైస్ ప్రెసిడెంట్ కుమార్ రావు నియమించారు. టు మెన్ కమిటీలో వేములవాడ ఎమ్మెల్యే..విప్ ఆది శ్రీనివాస్, టిపిసిసి ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డిలను టీ కాంగ్రెస్ నియమించింది. ఘటన మీద విచారణ చేసి నివేదికను పీసీసీ చీఫ్ కి కమిటీ అందజేయనుంది.

# పోలీసుల అదుపులో కర్కష భర్త

## దృశ్యం సినిమా తరహాలో భార్యను హత్య చేసిన నీచుడు

హతురాలిని ముక్కలుగా చేసిన కిరాతకుడు

వాటర్ హీటర్, ప్రెషర్ కుక్కర్‌లో ఉడక పెట్టిన కసాయి

ఉడికిన ముక్కలను కవర్ లో పెట్టి చెరువులో పడేసిన ఘనుడు

పుర్రె, ఎముకలను రోట్లో వేసి దంచిన రాక్షసుడు

13 న జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి



**హైదరాబాద్, మహా :** శివారు మీర్‌పేటలో మహిళ దారుణ హత్య జరిగింది. ఈ హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. డీఆర్డీవోలో సెక్యూరిటీ ఆఫీసర్‌గా పనిచేస్తున్న గురుమూర్తి అనే రిటైర్డ్ ఆర్మీ జవాన్ తన భార్య మాధవిని అత్యంత కిరాతకంగా హత్య చేశాడు. మీర్‌పేట వెంకటేశ్వరనగర్‌లో గురుమూర్తి దంపతులు నివాసం ఉంటుండగా మాధవిపై అనుమానం పెంచుకున్న గురుమూర్తి భార్యను అత్యంత దారుణంగా హతమార్చి శవాన్ని మాయం చేసేందుకు రాక్షసుడిగా వ్యవహరించాడు. ఈనెల 13నే భార్యను హత్య చేయగా ఆ తర్వాత ఏమీ తెలియనట్లు పోలీసులకు మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చాడు. పోలీసులు తమదైన శైలిలో విచారించగా అసలు నిజం ఒప్పుకున్నాడు.

ప్రస్తుతం గురుమూర్తి పోలీస్ కస్టడీలో ఉండగా హత్యకు సంబంధించిన సచలన విషయాలు పోలీసులకు చెప్పినట్లు తెలిసింది. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కొంతకాలంగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. భార్యపై గురుమూర్తి అనుమానం పెంచుకున్నాడు. ఈ క్రమంలోనే ఆమెను చంపాలని ప్లాన్ చేశాడు. అందులో భాగంగా సంక్రాంతి పండక్కి ఇద్దరు పిల్లలను అమ్మమ్మ ఇంటికి పంపించాడు. అదే రోజు రాత్రి అంటే ఈనెల 13న రాత్రి దంపతుల మధ్య గొడవ జరిగింది. కోపంలో మాధవి తాళిబొట్టును తీసి గురుమూర్తి మొహంపై విసిరేసింది. కోపంతో రగిలిపోయిన గురుమూర్తి ఆమె తలను గోడకేసి బాదాడు. తలకు తీవ్ర గాయం కావటంతో రక్తపు మడుగులో మాధవి కుప్పకూలి చనిపోయింది. దీంతో శవాన్ని మాయం చేయాలని ప్లాన్ చేశాడు. ఇంట్లో ఉన్న కత్తులు, పదునైన ఆయుధాలు (మటన్ కొట్టే కత్తి) ఉపయోగించి శవాన్ని ముక్కలు ముక్కలుగా కట్ చేశాడు. వాటర్ హీటర్, ఫ్రెజర్ కుక్కర్‌లో శరీర భాగాలను ఉడికించాడు. ఉడికిన ముక్కలను చిన్న చిన్న భాగాలుగా కట్ చేసి ఇంటి మేడపై ఎండబెట్టాడు. పుర్రె, ఇతర ఎముకులను రోట్లో వేసి పొడి పొడి చేశాడు. వాటిని కవర్లలో మూటగట్టి జిల్లెలగూడ చెరువులో విసిరేశాడు. అనంతరం ఇంట్లో రక్తపు మరకలు కనిపించకుండా ఫినాయిల్, ఇతర కెమికల్స్ ఉపయోగించి క్లీన్ చేశాడు. ఆ తర్వాత రెండ్రోజులకు అంటే ఈనెల 16న మాధవి తల్లిదండ్రులు ఇంటికి రాగా తనతో గొడవ పెట్టుకొని ఎక్కడికో వెళ్లిపోయిందని వారితో చెప్పాడు. ఏమీ తెలియనట్లు ఈనెల 18న మాధవి తల్లితో కలిసి మీర్‌పేట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మిస్సింగ్ కంప్లైంట్ కూడా ఇచ్చాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. అనుమానంతో గురుమూర్తిని అదుపులోకి తీసుకోగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. భార్యను తానే చంపినట్లు విచారణలో అతడు ఒప్పుకున్నట్లు తెలిసింది.

అయితే దృశ్యం సినిమాను తలపించేలా గురుమూర్తి చెబుతున్న విషయాలు పోలీసులను కన్ఫ్యూజ్ చేస్తున్నాడు. ఒక్కడే భార్యను ముక్కలుగా చేయటం, ఒక్క రక్తపు చుక్క కూడా కనిపించకుండా క్లీన్ చేయటం, శరీర భాగాలను చిన్న చిన్న ముక్కలుగా చేసి ఎండబెట్టడం, చెరువులో విసిరేయటం సాధ్యమయ్యే పని కాదని భావిస్తున్నారు. అందుకు సంబంధించి ఏ మాత్రం ఆనవాళ్లు ఇంట్లో కానీ, జిల్లెలగూడ చెరువు సమీపంలో కానీ కనిపించలేదని తెలిసింది. గురుమూర్తి నిజంగానే భార్యను కిరాతకంగా హత్య చేశాడా..? లేక ఆమెను ఎక్కడైనా దాచి ఉంచాడా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ప్రస్తుతానికి ఈ కేసుకు సంబంధించి పోలీసుల నుంచి అధికారికంగా ఎటువంటి ప్రకటన రాలేదు. విచారణ తర్వాత పోలీసులు ప్రెస్‌మీట్ పెడితే పూర్తి వివరాలు తెలిసే ఛాన్స్ ఉంది. ప్రకాశం జిల్లా జేపీ చెరువుకు చెందిన గురుమూర్తి(ఆర్మీలో పని చేసి ప్రస్తుతం డిఆర్ డీఓలో ఔట్ సోర్సింగ్ సెక్యూరిటీ గా పనిచేస్తున్నాడు. గురుమూర్తి ఇంటి దగ్గరున్న సిసి ఫుటేజ్ పరిశీలించడంతో మాధవి ఇంట్లోకి వెళ్లి తిరిగి బయటికి రాలేదని గుర్తించిన పోలీసులు భర్త గురుమూర్తిపై అనుమానంతో విచారించగా విషయం బయట పడింది. గురుమూర్తి అనేకసార్లు ఇంటి నుంచి బయటికి వెళ్లినట్టు సీసీటీవీ కెమెరాలు రికార్డు అయింది.

# తెలంగాణ @2 లక్షల కోట్లు





**హైదరాబాద్, మహా :** తెలంగాణ దుమ్మురేపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో చరిత్ర ఎరుగని పెట్టుబడులు సాధించింది. దిగ్గజ కంపెనీలన్నీ తెలంగాణలో పెట్టుబడులకు క్యూ కట్టాయి. ఏకకాలంలో 50వేలకు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలు, అంతకు ఎన్నో రెట్లు పరోక్ష ఉద్యోగాలు కల్పించే కంపెనీలతో ఒప్పందాలు సాధించారు. అద్భుత విశ్వనగరం తెలంగాణకు దిగ్గజ కంపెనీలు జేజేలు పలికాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికత, పట్టుదల, సమయస్ఫూర్తి, అంకితభావం పెట్టుబడిదారుల మనసులు గెలుచుకుంది. అమెజాన్ సంస్థ ఏకంగా 60వేల కోట్ల పెట్టుబడులతో ముందుకు రాగా, సన్ పెట్రో కెమికల్స్ రూ.45, 500కోట్ల పెట్టుబడులతో సోలార్ విద్యుత్ రంగానికి తెలంగాణను భారీ కేంద్రంగా మార్చబోతున్నది. కంట్రోల్ ఎస్ రూ.10వేల కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. విప్రో, ఇన్ఫోసిస్ ఇలాంటి సంస్థలన్నీ తెలంగాణలో భారీ విస్తరణకు సంసిద్ధతను వ్యక్తం చేస్తూ ఒప్పందాలు చేసుకున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికత, ముందస్తు వ్యూహాలు పెట్టుబడుల ఆకర్షణకు తెలంగాణను కేరాఫ్ గా మార్చాయి.

**ఐదింతల పెట్టుబడులు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఇంత భారీగా పెట్టుబడులు రావడం ఇదే తొలిసారి. రైజింగ్ తెలంగాణ బృందంతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి దావోస్ వెళ్లి విశ్వవేదికపై తెలంగాణను ఛాంపియన్ గా నిలిపారు. ఈ పర్యటనలో పదికి పైగా సంస్థలతో ఒప్పందాలు చేసుకోగా, గత ఏడాదితో పోలిస్తే ఐదింతల పెట్టుబడులు రావడంపై ప్రభుత్వవర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఇప్పటివరకు రూ. 1,78,950 కోట్ల పెట్టుబడులు వెల్లువలా రాగా, కొత్త ఒప్పందాలతో 50వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. పెట్టుబడుల సమీకరణలో తెలంగాణ సరికొత్త రికార్డులు నెలకొల్పింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర చరిత్రలో భారీ పెట్టుబడుల రికార్డు నమోదు చేసింది. దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో భారీ పెట్టుబడులను తెలంగాణ సాధించింది. గత ఏడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అప్పటితో పోలిస్తే ఈసారి నాలుగింతలకు మించిన పెట్టుబడులు రావటం విశేషం.

**రైజింగ్ తెలంగాణ**

దావోస్ వేదికపై ఈసారి తెలంగాణ రాష్ట్రం అందరి దృష్టిని ఆకర్షించింది. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సారథ్యంలో తెలంగాణ రైజింగ్ బృందం దావోస్ లో వివిధ పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశాలన్నీ విజయవంతమయ్యాయి. విజన్ 2050 తెలంగాణ గేమ్ ఛేంజర్ గా నిలిచింది. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతమివ్వటం ప్రపంచ దిగ్గజ పారిశ్రామికవేత్తలను అమితంగా ఆకట్టుకుంది. దీంతో పాటు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం, మెట్రో విస్తరణకు ప్రభుత్వం ఎంచుకున్న భవిష్యత్తు ప్రణాళికలు పెట్టుబడుల వెల్లువకు దోహదపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న తెలంగాణ రైజింగ్ 2050 విజన్ గేమ్ ఛేంజర్ గా నిలిచింది. అన్ని రంగాలకు అనుకూలమైన వాతావరణమున్న హైదరాబాద్ గ్రేటర్ సిటీ పెట్టుబడుల గమ్యస్థానంగా మరోసారి ప్రపంచానికి చాటి చెప్పినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సరళతర పారిశ్రామిక విధానంతో పాటు ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ ప్రపంచ పారిశ్రామికవేత్తలను దృష్టిని ఆకర్షించింది. దేశ విదేశాలకు చెందిన పేరొందిన 16 ప్రముఖ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఐటీ, ఏఐ, ఇంధన రంగాల్లో అంచనాలకు మించినట్లుగా భారీ పెట్టుబడులను సాధించింది. దావోస్ లో వరుసగా మూడు రోజుల పాటు ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం రూ. 1,78,950 కోట్ల పెట్టుబడులతో పాటు రాష్ట్రంలో దాదాపు 50 వేల మంది యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి.

**సన్ పెట్రో కెమికల్స్** (sun Petrochemicals)
నాగర్ కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో ప్లాంట్లు.
3400 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో విద్యుత్తు.
5440 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు.
రూ.45,500 కోట్ల పెట్టుబడులు...
7,000 ఉద్యోగాలు...

**అమెజాన్ వెబ్ సర్వీసెస్** (aws)
ఏఐ, క్లౌడ్ సర్వీసెస్ డేటా సెంటర్లలో భారీ పెట్టుబడులు..
రూ.60,000 కోట్లు

**కంట్రోల్ ఎస్ (CTRLS)** (CtrlS Asia's Largest Rated 4 Datacenter)
తెలంగాణలో అత్యాధునిక AI డేటాసెంటర్ క్లస్టర్.
400 మెగా వాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్.
రూ. 10,000 కోట్లు,
3,600 మందికి ఉపాధి.

**జేఎస్‌డబ్ల్యూ సంస్థ** (JSW)
రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ - రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలంగా మారనుంది.
రూ.800 కోట్ల పెట్టుబడులు, 200 ఉద్యోగాలు.

**స్కైరూట్ ఏరో స్పేస్** (SKYROOT)
తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు.
రూ.500 కోట్ల పెట్టుబడులు

**మేఘా ఇంజనీరింగ్** (meil)
రాష్ట్రంలో 2160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ ప్రాజెక్టు. అనంతగిరిలో వరల్డ్ క్లాస్ లగ్జరీ వెల్నెస్ రిసార్ట్.
రూ.15000 కోట్ల పెట్టుబడులు..
5250 మందికి ఉపాధి..

**హెచ్‌సీఎల్ టెక్ సెంటర్** (HCL)
హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్
5000 మందికి ఉపాధి

**విప్రో** (wipro)
హైదరాబాద్‌లో విప్రో కంపెనీ విస్తరణ.
గోపనపల్లి క్యాంపస్‌లో కొత్త ఐటీ సెంటర్.
5,000 మందికి ఉద్యోగాలు

**ఇన్ఫోసిస్** (Infosys)
హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ క్యాంపస్ విస్తరణ...
పోచారంలో ఐటీ క్యాంపస్ లో కొత్త సెంటర్...
రూ.750 కోట్ల పెట్టుబడులు..
17,000 ఉద్యోగాలు..

**యూనిలివర్ కంపెనీ** (Unilever)
కామారెడ్డి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ యూనిట్. రాష్ట్రంలో బాటిల్ క్యాప్‌లను ఉత్పత్తి చేసే కొత్త తయారీ యూనిట్ ఏర్పాటు..
దాదాపు వెయ్యి ఉద్యోగాలు..

# ఉరుముకొస్తున్న గ్రేటర్ ఎన్నికలు

## విలీన ప్రతిపాదనలతో సందిగ్ధం

ఏడాది వాయిదా పడే అవకాశం ఉందంటున్న అధికారులు

గ్రేటర్ పరిధి పెంపే ప్రధాన కారణం

ప్రస్తుత జీహెచ్ఎంసీ కాస్త ఎంజీహెచ్ సీ గా మారే అవకాశం




**హైదరాబాద్, మహా :** గ్రేటర్ హైదరాబాద్ పై ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడే విధంగా విస్తరించాలని భావిస్తోంది. ఇందుకోసం కొత్త ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. అందులో భాగంగా ఏకంగా ఏడు కార్పోరేషన్లు 20 మున్సిపాలిటీలను గ్రేటర్ లో విలీనం చేసేందుకు సిద్ధమైన ప్రతిపాదనలపై ప్రభుత్వ ఆమోద ముద్ర వేయనుంది. గ్రేటర్ ఎన్నికలు సైతం వాయిదా పడటం ఖాయంగా కనిపిస్తోంది. ఏడాదిలోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని భావిస్తున్నారు. గ్రేటర్ పరిధి పెంపు ముఖ్యమంత్రి రేవంత్ హైదరాబాద్ కు కొత్త రూపు తెచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా గ్రేటర్‌హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిని ఓఆర్ఆర్ వరకు విస్తరించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఇందుకోసం కమిటీ ఏర్పాటు చేయనుంది. నగర పరిధిని విస్తరించి మొత్తంగా ఒకటే మెగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తొలుత ఆలోచన చేసింది. అదే సమయంలో గ్రేటర్ ను మూడు కార్పోరేషన్లుగా ఏర్పాటు ప్రతిపాదన పైన చర్చలు జరిగాయి. ఇప్పుడు ఒక నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి నివేదిక కోరనుంది. ఆ కమిటీ చేసే సిఫార్సులకు అనుగుణంగా నిర్ణయం తీసుకోనుంది. గ్రేటర్ లో విలీనం జీహెచ్ఎంసీని మినహాయిస్తే ఓఆర్ఆర్ లోపల 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు ఉన్నాయి. ఓఆర్ఆర్ వరకూ నగరాన్ని ఒకే విధంగా అభివృద్ధి చేసేందుకు ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీంతో, గ్రేటర్ పరిధి రెండు వేల కిలో మీటర్ల వరకూ ఉంటుంది. ఈ ప్రతిపాదన అమలులో కొత్త సమస్యలు వచ్చే అవకాశం ఉందని అధికారులు చేసిన సూచనతో విలీనం తరువాత గ్రేటర్ ను మూడు కార్పోరేషన్ల ప్రతిపాదన తెర మీదకు వచ్చింది. ఇది అమలు చేయాలంటే ముందుగా సంబంధిత కార్పోరేషన్లు, మున్సిపాల్టీల్లో తీర్మానం చేయాలి. కానీ, వాటిల్లో కాంగ్రెస్ కు మెజార్టీ లేదు. ఇదే సమయంలో వీటి పాలక వర్గాల గడువు ముగియనుంది. దీంతో ఎన్నికల అంశం చర్చకు వస్తుంది.

### ఎన్నికలు వాయిదా

ప్రస్తుతం ఉన్న గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కాస్త మహా గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ (ఎంజీహెచ్ సీ) గా మారే అవకాశాలు కూడా ఉన్నాయి. దీంతో, ఎన్నికలను వాయిదా వేసి కమిటీ ద్వారా వీటి విలీనంపైన నివేదిక కోరాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ కమిటీ నివేదిక ఇవ్వడానికి కనీసం సంవత్సరం పడుతుంది. ఈలోపు జీహెచ్ఎంసీ గడువు కూడా ముగియనుంది. అదే సమయంలో శివారులోని స్థానిక సంస్థల విలీనం, జీహెచ్ఎంసీ విభజన అంశాలపై స్పష్టత వస్తుందని చెబుతున్నారు. ఆ తరువాతనే ఎన్నికలు నిర్వహించాలనేది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. వచ్చే మంత్రివర్గ సమావేశంలో ఈ అంశానికి సంబంధించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

# సీఎం రేవంత్ వ్యాఖ్యలపై నిప్పులు చెరిగిన కేటీఆర్



**హైదరాబాద్,మహా :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. దావోస్ పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి తనను ఐటీ ఉద్యోగి అంటూ మాట్లాడడంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు. తనను ఒక ఐటీ ఉద్యోగి అంటూ తక్కువ చేసి మాట్లాడొచ్చని అనుకునేవాళ్లకు ఒకటే చెప్పదలుచుకున్నా. ఐటీ పరిశ్రమలలో ఉండాలంటే నిజమైన ప్రతిభ, విద్య, అంకితభావం అనేవి ఎంతో అవసరం అని మాజీ మంత్రి చెప్పారు. కానీ డబ్బులతో ఎమ్మెల్యేలను కొనడానికి, ఢిల్లీ బాసులకి డబ్బుల సంచులు పంపడానికి ఇవేమీ అవసరం లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈసందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ.."ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐటీ ఉద్యోగులు ఎంతో కష్టపడి వారి జీవనోపాధిని పొందుతున్నారు. ఐటీ, ఐటీ అనుబంధ సంస్థల్లో ఉన్న అక్కాచెల్లెళ్లకు, అన్నాదమ్ముళ్లకు సలాం.. మీ మేధస్సు, అవిశ్రాంత శ్రమే ఆధునిక సాంకేతిక ప్రపంచానికి వెన్నెముక. మీరు లేకుంటే ప్రగతి రథచక్రాలు ఆగిపోతాయి. మీ విద్యార్హతలు, నిబద్ధతకు కొందరు యాక్సిడెంటల్ రాజకీయ నాయకులు సరితూగరు. అలాంటి వాళ్లు ప్రవేశపెట్టే అనాలోచిత విధానాలకు మనం భారీ మూల్యం చెల్లించుకుంటున్నాం. నా విద్యార్హతలు, ఉద్యోగ అనుభవం, ఐటీలో నా నేపథ్యం, ముఖ్యంగా ఐటీ రంగంలో ఉన్న ఉద్యోగులు నాకు ఎప్పటికీ గర్వకారణం" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. కాగా, దావోస్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తాను పొలిటీషియన్‌ను కాబట్టి పాలసీ మేకర్‌లాగా ఉంటానని, కేటీఆర్ ఐటీ ఉద్యోగం చేశారు కాబట్టి ఆయన ఆలోచనలు ఓ ఉద్యోగి లాగానే ఉంటాయని వ్యాఖ్యానించారు.

# హైదరాబాద్‌లో కిడ్నీ రాకెట్

## 8 మంది దళారులను గుర్తించిన పోలీసులు

**హైదరాబాద్, మహా :** సరూర్‌నగర్ పరిధిలోని అలకనంద ఆస్పత్రి కిడ్నీ రాకెట్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఎనిమిది మంది దళారులను పోలీసులు గుర్తించారు. గత ఆరు నెలలుగా అలకనంద ఆస్పత్రిలో ఈ తతంగం నడుస్తున్నట్లు గుర్తించారు. బెంగళూరుకు చెందిన వైద్యుడు కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వైద్యుడితోపాటు మరికొంత మంది ప్రమేయం ఉందేమోనన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఆస్పత్రి నిర్వాహకుడు సుమంత్‌తోపాటు మరికొందరిని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు.

EDITORIAL సంపాదకీయం

# ఇమ్మిగ్రేషన్ డిటెన్షన్ బిల్లుకు యూఎస్ కాంగ్రెస్ ఆమోదం

ఇమ్మిగ్రేషన్ డిటెన్షన్ బిల్లుకు యూఎస్ కాంగ్రెస్ ఆమోదం పలికింది. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై చర్యలకు ఉపక్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్రమ వలసదారుల బహిష్కరణకు సంబంధించిన కీలక బిల్లుకు యూఎస్ కాంగ్రెస్ ఆమోదం తెలపడం సంచలన పరిణామమే. దొంగతనాలు, తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకునేలా ఈ బిల్లులో నిబంధనలు రూపొందించారు. దాదాపు 30 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ ఆమోదించిన అత్యంత ముఖ్యమైన ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బిల్లు ఇదేనని అలబామా రిపబ్లికన్ సెనేటర్ కేటీ బ్రిట్ అన్నారు. ఈ బిల్లును అమలు చేయడానికి ప్రస్తుతం ఉన్న నిధులు సరిపోవని ఫెడరల్ అధికారులు హెచ్చరించారు. దీంతో ఈ ఇమ్మిగ్రేషన్ డిటెన్షన్ బిల్లు అమలుకు అడ్డంకులు ఎదురయ్యే అవకాశాలున్నాయన్నది నిపుణుల మాట. అక్రమ వలసదారులను బయటకు పంపుతాననే ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో మెక్సికో అప్రమత్తం అయింది. సరిహద్దు రాష్ట్రాల్లో శరణార్థుల శిబిరాలు ఏర్పాటు చేస్తోంది. అమెరికా రాష్ట్రం టెక్సాస్‌లోని ఎల్ పాసో సరిహద్దుకు ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో పెద్ద ఎత్తున శిబిరాలను నిర్మిస్తోంది. బహిష్కరణకు గురైన వారి కోసం ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరాలు ప్రారంభ దశ మాత్రమేనని మెక్సికోలోని ఓ అధికారి వెల్లడించారు. వలసదారుల సంఖ్య ఆధారంగా మరిన్ని శిబిరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇతర దేశాల నుంచి వలస వచ్చి అమెరికా నుంచి బహిష్కరణకు గురైన వారిని, మెక్సికన్ నగరానికి పంపించాలని సూచించారు.

అమెరికా దక్షిణ సరిహద్దుల్లో నిఘాను పెంచడం కోసం 1500 క్రియాశీలక బలగాలను మోహరిస్తున్నట్లు పెంటగాన్ తెలిపింది. ఇప్పటికే 5వేల మందికి పైగా వలసదారులను నిర్బంధించినట్లు, వారిని దేశం నుంచి పంపించే విషయంలో హోంల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్‌కు తాము మద్దతుగా ఉంటామని వెల్లడించింది. అక్రమ వలసదారుల



బహిష్కరణ కోసం తాము సైనిక విమానాలను పంపిస్తామని తాత్కాలిక రక్షణ కార్యదర్శి రాబర్ట్ సాలెస్సెస్ పేర్కొన్నారు. ఇమ్మిగ్రేషన్ డిటెన్షన్ బిల్లుతో మెక్సికో ఇప్పటికే ముందస్తు అప్రమత్తమైంది. ట్రంప్ దూకుడు నిర్ణయాలతో ఆర్థికవ్యవస్థ మెరుగుపడాలని అమెరికన్లు కోరుకుంటున్నారు.





# జలంతో నాగోబాకు పయనమైన మెస్రం వంశీయులు

## కెస్లాపూర్ నాగోబాకు చేరుకోనున్న జలం.. ఈనెల 28న నాగోబా జాతర

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కలమడుగు అత్తమ్మడుగు గోదావరి రేవు నుంచి శుక్రవారం మధ్యాహ్నం మెస్రం వంశీయులు ప్రత్యేక పూజలు అనంతరం గోదావరి జలాన్ని ఝరిలో నింపుకొని పాద యాత్రగా కేస్లాపూర్ నాగోబా జాతరకు తిరిగి బయలుదేరారు. మెస్రంవంశీయుల ఆరాధ్య దైవం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కేస్లాపూర్ గ్రామ సమీపాన ఉన్న నాగోబా దేవాలయం ఎంతో ప్రావీన్యం చెందింది. ప్రతి సంవత్సరం నాగోబా జాతరను మెస్రం వంశీయుల ఆధ్వర్యంలో ఆదివాసీలు ఎంతో ఘనంగా జరుపుకుంటారు. అందులో భాగంగానే ఈనెల 28న మహాపూజతో నాగోబా జాతర ప్రారంభం కానుంది. మెస్రంవంశీయుల పీఠాధిపతి మెస్రం వెంకట్రావు పటేల్ ఆధ్వర్యంలో 192 మంది మెస్రంవంశీయులు, ఇతరులు మురాడి వద్ద చేరుకొని ఈనెల 10న సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఆ తర్వాత మురాడి వద్ద భద్రపరిచిన గంగాజల ఝరిని బయటకు తీసి ఆలయ ప్రాంగణంలో తెల్లని వస్త్రంపై ఝరిని పెట్టి సాంప్రదాయ ప్రకారం పురుషులు, మహిళలు ప్రత్యేకపూజలు చేశారు. ఆ తర్వాత ఇంద్రవెల్లి మండలంలోని బట్టగూడ గ్రామానికి చెందిన కటొడ కుమారుడు దేవరావు వీపుపై తెల్ల వస్త్రంతో కట్టి, వడగాం, సాలేవాడ, దర్మగూడ, కొత్తగూడ, నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ఉడుంపూర్, దస్తురాబాద్ మండలంలోని మల్లాపూర్ గోండుగూడ ఈనెల 16న రాత్రి చేరుకున్నారు. వారందరికీ స్థానిక ఆదివాసి నేతలు రాజ్ కుమార్, రాజేశ్వర్ రావు, జంగు పటేల్, సోనేరావు, తదితరులు స్వాగతం పలికి రాత్రి భోజనం, బసకు ఏర్పాట్లు చేశారు. ఆ తర్వాత ఈనెల 17న ఉదయం కలమడుగు గోదావరిరేవులోని అత్తమడుగు చేరుకొని, ఆ రేవులో ఝరితో మెస్రంవంశీయులంతా ప్రత్యేక పూజలు చేసి, ఝరిలో గంగాజలం తీసుకొని మధ్యాహ్నం కాలినడకన పాదయాత్రగా కెస్లాపూర్ కు అదే మార్గంలో తిరుగుముఖంగా ఉట్నూరు, ఇంద్రవెల్లి వైపు బయలుదేరారు. ఈ పాదయాత్రలో పీఠాధిపతి మెస్త్రం వెంకట్రావుతో పాటు కటోడ దేవరావుపటేల్, చిన్ను పటేల్, జంగు, ఆనందరావు, తుకారం నాగనాథ్, శేఖర్, సీతారాం పాల్గొన్నారు



## కవిత శీర్షిక:
# బతుకు చట్రం



మనసుకు ముళ్ళు గుచ్చుకున్నవి,
ఉడుకుడుకు ఉల్లిగడ్డ కట్టి,
బయటికి తీద్దామంటే,
దానికంటూ ఓ చోటు లేదాయే!

నల్ల చారలు ఉన్న కుక్కొక్కటి,
కాళ్ళు కాలిన పిల్లోలే తిరుగుతున్నది.
దానికంటూ ఉంటానికి ఓ గూడు
లేదాయే!

అసలే చలికాలం -
నేలని కొంతమేర తవ్వి,
నాలుక్కాళ్ళూ ముడుచుకుని
పందామంటే,
ఓ రెండడుగుల నేలైనా తనది
కాదాయే!

అవే నల్లని చారలు ఉన్న పిల్లి ఒకటి,
మ్యావ్, మ్యావ్ అనుకుంటూ,
ఓ ఇంట్లోంచి బయటికొచ్చింది,
తనకంటూ ఓ ఇల్లుంది.
ఒకటేంటీ, చాలానే ఉన్నాయి!
ఏ ఆదివారం నాటి మధ్యాహ్నమో -
ఎవరో ఒకరు చికెన్ ముక్క ఒకటి,
తన మొఖాన కొట్టకపోతారా? అని
దేవులాడుకుంటా తిరుగుతది.

నాకన్నా పిల్లి బతుకే నయం
అనుకుంటా,
కుక్క ఆ పిల్లికేసే ముక్కల మీద
కన్నేస్తది.
బౌవ్ బౌవ్ అరుపులతో ఆ ముక్కలన్నీ
కడుపులేసుకుంటది.

ఈ బతుకు పోరాటంలో ఒక జీవి
ఇంకో జీవికి శత్రువే!
ఒక కడుపు నిండితే
ఇంకో కడుపు పస్తులే!

ఇదే బతుకు చట్రం,
జీవిత రేఖల్ని చీరే అస్త్రం!



-బాలాజీ పోతుల
(మ్యాథ్స్ టీచర్), 8179283830
నారాయణఖేడ్, సంగారెడ్డి.

# ట్రంప్ పాలన నమ్మకంగా, ఉత్సాహంగా కొనసాగుతుంది

## భారతీయులకు అండగా ఉంటాం

### ఎవరైనా అక్రమంగా ఉన్నట్లు నిర్ధారిస్తే మేం తిరిగి రప్పించుకుంటాం..
### భారత విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు

సరైన పత్రాలు లేకుండా వలస వెళ్లే భారతీయులను చట్టబద్ధంగా తిరిగి స్వదేశానికి రప్పించేందుకు భారత్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. న్యాయపరమైన వలసలకే తాము పూర్తి మద్దతు ఇస్తామని వెల్లడించారు. డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారానికి అమెరికా వెళ్లిన జైశంకర్ తాజాగా కొంతమంది భారతీయ విలేకరులతో ముచ్చటించారు. ఈ క్రమంలో యూఎస్ భారత్ మధ్య సంబంధాలు, భారత విదేశాంగ విధానం వంటి అంశాలపై ఆయన స్పందించారు.

**మా మద్దతు ఉంటుంది : జైశంకర్**

భారతీయుల ప్రతిభ, నైపుణ్యాలకు ప్రపంచ స్థాయిలో గరిష్ఠ అవకాశాలు దక్కాలని తాము కోరుకుంటున్నామని జైశంకర్ తెలిపారు. అందుకే చట్టబద్ధమైన, న్యాయపరంగా వెళ్లే వలసలకు తాము పూర్తి మద్దతు ఇస్తామని వెల్లడించారు. అదే సమయంలో అక్రమ రవాణా, అక్రమ వలసలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. "ఎందుకంటే ఏదైనా చట్టవిరుద్ధంగా జరిగినప్పుడు ఇతర నేర కార్యకలాపాలు జరిగే అవకాశం ఎక్కువ. అలాంటి పరిస్థితి సరికాదు. అది దేశానికి మంచి పేరు తీసుకురాదు. అందుకే అమెరికా సహా ఏ దేశానికైనా సరే భారత పౌరులు అక్రమంగా వెళ్లినట్లు నిర్ధరిస్తే వారిని చట్టబద్ధంగా తిరిగి స్వదేశానికి రప్పించేందుకు మేం ఎల్లప్పుడూ సిద్ధమే." అని జైశంకర్ వెల్లడించారు.సరైన పత్రాలు లేకుండా అమెరికా వచ్చిన భారతీయులను వెనక్కి పంపించేందుకు ట్రంప్ సర్కారు చర్యలు మొదలు పెట్టిందంటూ వస్తోన్న వార్తలపై అడిగిన ప్రశ్నకు జైశంకర్ ఈ విధంగా సమాధానం ఇచ్చారు. అమెరికా పంపించాలనుకుంటున్న భారతీయుల వివరాలను ఢిల్లీ పరిశీలిస్తోందని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి ఎంతమంది అనే విషయాన్ని స్పష్టంగా చెప్పలేమన్నారు.

**బంగ్లా పరిస్థితులపై చర్చలు**

బంగ్లాదేశ్లో నెలకొన్న తాజా పరిస్థితులపై కొత్తగా నియమితులైన అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్జ్తో చర్చించినట్లు జైశంకర్ తెలిపారు. అమెరికాలోని భారత కాన్సులేట్లపై దాడులు, ఇక్కడ భారత దౌత్యవేత్తలకు ముప్పుపై ఎటువంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు. కానీ శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్పై జరిగిన దాడి చాలా తీవ్రంగా పరిగణించాల్సి విషయమని పేర్కొన్నారు.

**ట్రంప్ పాలనపై జైశంకర్ కీలక వ్యాఖ్యలు**

అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ పాలన నమ్మకంగా, ఉత్సాహంగా కొనసాగుతుందని జైశంకర్ అభిప్రాయపడ్డారు. భారత్తో సంబంధాలపై అమెరికా ఆసక్తిగా ఉందని వెల్లడించారు. "అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని మోదీ మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయి. భారత్కు అమెరికా నమ్మకమైన భాగస్వామి. ఆ దేశంతో కలిసి పనిచేసిన చరిత్ర ఉంది" అని జైశంకర్ తెలిపారు.



-మహా, నేషనల్ డెస్క్

## రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
7436939999

## పారిశ్రామిక రంగ అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**





**పార్వతీపురం, జనవరి 23, మహా :** జిల్లాలో పారిశ్రామిక రంగ అవకాశాలు ఉన్న వాటిపై ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పర్యాటక, ఆతిథ్య రంగాన్ని పారిశ్రామిక రంగంగా గుర్తించాలని పారిశ్రామిక రంగ ప్రతినిధులకు తెలిపారు. పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటక, ఆతిథ్య రంగాల్ని సేవా రంగాలుగా పరిగణన చేస్తున్న నేపథ్యంలో పర్యాటక రంగంతో పాటు ఆతిథ్య రంగాలైన హోటళ్లు తదితర వాటిని ఏర్పాటు చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేయడం, ఐటీని ప్రోత్సహించడం, ఆన్ లైన్ పరీక్షల నిర్వహణ కేంద్రాలు ఏర్పాటుకు అవకాశాలు జిల్లాలో ఎక్కువగా ఉన్నట్లు కలెక్టర్ అభిప్రాయపడ్డారు. మినరల్స్ కు కూడా జిల్లాలో ఎక్కువ అవకాశాలు ఉన్నందున, దాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. నిమ్మ గడ్డితో వస్తువుల తయారీ కేంద్రాల స్థాపనకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన పారిశ్రామిక విధానం క్రింద తయారి, సేవా రంగాలకు పెట్టుబడి రాయితీ, స్టాంప్ డ్యూటీ, విద్యుత్ రాయితీ, భూమార్పిడి, జిఎస్టి, వడ్డీ రాయితీ తదితర అంశాల్లో ప్రభుత్వ రాయితీ కల్పిస్తున్న సంగతిని కలెక్టర్ గుర్తు చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, సహాయ సంచాలకులు పి.సీతారాము, రామకృష్ణ, ఐపిఓ కిరణ్, జిల్లా భూగర్భ జలాల అధికారి ఏ రాజశేఖర రెడ్డి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఎన్.విజయ్ స్వరూప్, నాబార్డ్ ఏజీఎం దినేష్, జిల్లా రవాణా అధికారి ఎం.శశికుమార్, జిల్లా కార్మిక శాఖ అధికారి రామకృష్ణ, పారిశ్రామిక ప్రతినిధులు ఉదయభాను, శ్రీదేవి, ఇతర అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టాలీవుడ్ టార్గెట్‌గా ఐటి

## మూడవ రోజూ కొనసాగిన దాడులు

బడా నిర్మాతలే టార్గెట్‌గా సోదాలు.. లాకర్లను తెరచి మరీ పరిశీలన

దాడులు సాధారణమే అంటున్న టాలీవుడ్ ప్రముఖులు



(మొదటిపేజీ తరువాయి)

ఇలా సోదాలు జరుగుతున్న నిర్మాతల బ్యాంక్ లాకర్స్ కూడా తనిఖీ చేసినట్టు సమాచారం. ఇక, ఇప్పటికే ఐటీ అధికారులు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు, అభిషేక్ అగర్వాల్ ఇళ్లు, సంస్థలపై కూడా మూడో రోజు ఐటి సోదాలు జరిపారు. వీరితో లావాదేవీలు జరిపిన ప్రతి ఒక్క పైనాన్సర్స్ , డిస్ట్రిబ్యూటర్ , థియేట్రికల్ ,డిజిటల్ రైట్స్ సోంతం చేసుకున్న ప్రతి ఒక్కరి నివాసాలు, కార్యాలయాలలో సోదాలు జరిపారు. నిర్మాతల పెట్టుబడులకు, ప్రకటించిన కలెక్షన్స్, కట్టిన పన్నుకు పోంతన లేకపోవడమే ఈ దాడులకు కారణంగా తెలుస్తోంది. కీలక పత్రాలు సేకరించిన ఐటి అధికారులు ప్రతి లావాదేవిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఐటి అధికారుల దూకుడు చూస్తుంటే మరి కొంతమంది ఇళ్లు , ఆఫీస్ లపై దాడులు జరగవచ్చన్న ప్రచారం కూడా జోరందుకుంది.

## సంక్రాంతికి వస్తున్నామంటూ ఐటీ వాళ్లు వచ్చారు

**ఐటీ సోదాలపై స్పందించిన డైరెక్టర్ అనిల్ రావిపూడి.. ఐటీ దాడుల విషయం నాకు తెలియదు -హీరో వెంకటేష్**

ఐటీ దాడులపై డైరెక్టర్ అనిల్ రావిపూడి స్పందించారు. ప్రతి రెండేళ్లకోసారి ఐటీ దాడులు సర్వసాధారణమేనన్నారు. దిల్‌రాజుపైనే కాదు.. చాలామంది ఇళ్లలో దాడులు జరిగాయన్నారు. సంక్రాంతికి వస్తున్నామని తామంటే.. సంక్రాంతికి వస్తున్నామని ఐటీ వాళ్లు వచ్చారన్నారు. తన ఇంటిపై అయితే ఐటీ దాడులు జరగలేదని స్పష్టం చేశారు. ఇటు హీరో వెంకటేశ్ మాట్లాడుతూ.. ఐటీ దాడుల విషయం తనకు తెలియదన్నారు. ఇదిలా ఉంటే.. గత మూడు రోజుల నుంచి సినీ ప్రముఖుల ఇళ్లు, ఆఫీసుల్లో ఐటీ అధికారుల సోదాలు నిర్వహిస్తున్నారు. నిర్మాత దిల్ రాజు, మైత్రీ మూవీస్, మ్యాంగో మీడియా ఆఫీసులతోపాటు పలువురు సినీ ప్రముఖుల ఇళ్లల్లో అధికారులు సోదాలు చేస్తున్నారు. వ్యాపార లావాదేవీల పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. బ్యాంకు లాకర్లను కూడా అధికారులు తనిఖీ చేస్తున్నారు. వారి ఆదాయం, పన్ను చెల్లింపుల మధ్య భారీగా తేడా ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం.



## కడపలో మంత్రి నారా లోకేష్‌కు శుభాకాంక్షల వెల్లువ

**ఘనంగా జన్మదిన వేడుకలు**



**కడప. మహా :** ఏపీ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం కడపలో మంత్రికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. నగరంలోని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే మాధవిరెడ్డిల ఆధ్వర్యంలో కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ పార్టీ కష్టకాలంలో పాదయాత్ర చేసి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని, చంద్రబాబు నాయుడు అరెస్టై జైలుకు వెళ్లిన వెళ్లిన సందర్భంలోనూ ముందుండి పార్టీని నడిపారన్నారు. అలాంటి నేత పార్టీకి ఎంతో అవసరమని రానున్న రోజుల్లోను ఆయనకు మంచి ఆయురారోగ్యాలు, మంచి రాజకీయ భవిష్యత్తు ప్రసాదించాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. మాజీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఆమీర్ బాబు ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ కూడలిలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. మాజీ జడ్పీ వైస్ చైర్మన్ లక్ష్మిరెడ్డి కార్యాలయంలోనూ కేక్ కట్ చేసే లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నారా లోకేష్ చేసిన పాదయాత్ర కారణంగా మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశం వచ్చిందన్నారు. దివంగత ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు నాయుడు వారసుడిగా నారా లోకేష్ లోకేష్‌కు అన్ని రకాల అర్హతలు ఉన్నాయన్నారు. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించి మంచి పాలన అందించేలా ఆశీర్వదించాలన్నారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

- **నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి**
- **హోంమంత్రి స్వగృహం వద్ద టిడిపి శ్రేణులు కేక్ కటింగ్**





**అనకాపల్లి జిల్లా ,నక్కపల్లి ,మహా :** రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆద్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గంలో ఐటీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల ఘనంగా నిర్వహించారు. తెలుగు యువత,ఐ టిడిపి,టిఎన్ ఎస్ ఎఫ్ నాయకలు నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలు చేపట్టారు.నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నుండి సారిపల్లిపాలెం హోంమంత్రి స్వగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు.యువనేత లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలతో హోరెత్తించారు. మంత్రి అనిత ఇంటివద్ద కేక్ కట్ చేసి,నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన మొదటి నాయకుడు నారా లోకేష్ అని నేతలు కొనియాడారు.యువగళం పాదయాత్రతో రాష్ట్ర ప్రజల అభిమానాన్ని పొందారన్నారు. టీడీపీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, టీడీపీ నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షలు కొప్పిశెట్టి వెంకటేష్, ఎస్ రాయవరం మండల పార్టీ అధ్యక్షలు అమలంకంటి అబద్ధం, ఐటీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షలు శ్రీనివాసు, తెలుగు యువత నాయకులు పద్దు, రామకృష్ణ, టీఎన్ఎస్ఎఫ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షలు పెద్దిరెడ్డి వెంకటరమణ, కొప్పిశెట్టి బుజ్జి, వైనబోయిన రమణ,గోసల శ్రీకాంత్, పాయకరావుపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షరాలు రమాకుమారితో పాటు నాలుగు మండలాలు నాయకులు పాల్గొన్నారు.

## అందరి సమానత్వమే "జై బాపు జై భీమ్ జై సంవిధాన్" లక్ష్యం

**పులివెందుల కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ ధృవకుమార్‌రెడ్డి**





**కడప, మహా:** అందరి సమానత్వమే లక్ష్యంగా "జై బాపు జై భీమ్ జై సంవిధాన్" కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ ధృవకుమార్‌రెడ్డి చెప్పారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి పిలుపు మేరకు "జై బాపు జై భీమ్ జై సంవిధాన్" కార్యక్రమంలో భాగంగా పులివెందులలోని వివిధ కాలేజీల్లో రాజ్యాంగం గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఆయన మాట్లాడుతు భారత రాజ్యాంగం భారత ప్రజలమైన మనము మన భారతదేశాన్ని సార్వభౌమ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్య వ్యవస్థగా నిర్మించేందుకు పవిత్రదీక్షతో తీర్మానించి మన దేశ పౌరులందరికీ సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయాల్ని ఆలోచనా భావప్రకటనా మతవిశ్వాస ఆరాధనా స్వేచ్ఛను హోదాల్లోనూ అవకాశాలలోను సమానత్వాన్ని సాధించేందుకు వ్యక్తి గౌరవాన్ని జాతీ ఐక్యత సమగ్రతను కల్పించే సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలని మన రాజ్యాంగ నిర్ణాయక సభ లో 1949 నవంబర్ 26వ తేదీన ఈ రాజ్యాంగాన్ని స్వీకరించి శాసనీకరించి ఆమోదించిందన్నారు. కానీ నేటి పాలక పార్టీలు అందుకు విరుద్ధంగా రాజకీయ ప్రయోజనాలే ముఖ్యంగా ముందుకెల్తున్నాయన్నారు. ఈ పరిస్థితులను మార్చేందుకే కాంగ్రెస్ పార్టీ "జై బాపు జై భీమ్ జై సంవిధాన్" విధానంతో ముందుకెల్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పులివెందుల మండలాధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి, నాయకులు నాగరాజు,తుపల్లి రాజారెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, చందు కుమార్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగులు నష్ట పరుస్తున్న పంటలను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



**పార్వతీపురం మన్యం జిల్లా:** భామిని మండలం పాత ఘనసర గ్రామంలో ఏనుగులు నష్ట పరుస్తున్న పంటలను స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పరిశీలించారు .ఈ సందర్భంగా స్థానిక రైతులు ఏనుగుల వలన తమకు జరుగుతున్న నష్టాల్ని వివరిస్తూ ఈ ప్రాంతం నుంచి పూర్తిగా ఏనుగులను తరలించాలని డిమాండ్ చేశారు. దీంతో తక్షణమే స్పందించిన గౌరవ శాసనసభ్యులు జిల్లా అటవీ శాఖ అధికారిణి శ్రీమతి ప్రసూనతోను, జిల్లా కలక్టర్ శ్ర శ్యాం ప్రసాద్ తోనూ మరియు రాష్ట్ర అటవీ అధికారి ప్రిన్సిపాల్ చీఫ్ కన్సర్వేటర్ శ్ చిరంజీవి చౌదరితో మాట్లాడుతూ ...గత ఐదు సంవత్సరాలుగా ఏనుగులు పంట పొలాలను నాశనం చేస్తూ, ప్రాణ నష్టం కలిగిస్తూ భీభత్సం కలిగిస్తున్నాయని, తక్షణమే ఏనుగులు తరలింపు చేయడానికి చర్యలు తీసుకోవాలని మరియు గత ఐద సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పంట నష్టం విడుదల చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని అదేశించియున్నారు. రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారని, ఏనుగులవలన జరుగుతున్న నష్టం పై గత ప్రభుత్వం, గత పాలకులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారన్నారు. గౌరవ ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇక్కడ జరుగుతున్న నష్టాలు చూస్తే కన్నీళ్లు వస్తున్నాయని, అధికారుల వలన కాకపోతే రైతులకు వీటిని తరలించే భాద్యత అప్పగించాలని, ఎలాంటి కేసులు పెట్టినా సహించేది లేదన్నారు. గత పాలకులు రైతుల ప్రాణ, ధన రక్షణలో అశ్రద్ధ వహించడం తీవ్ర ఆవేదనకు గురిచేసిందని అన్నారు.

## రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ క్యాంపెయిన్‌పై వాలంటీరింగ్ సపోర్ట్ కార్యక్రమం

**శ్రీకాకుళం, జనవరి 23:** భారత ప్రభుత్వం యువజన వ్యవహారములు మరియు క్రీడలు మంత్రిత్వ శాఖ మై భారత్ నెహ్రు యువ కేంద్ర మరియు భారత ప్రభుత్వ రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో యూత్ క్లబ్ అఫ్ బెజ్జిపురం సెమినార్ హల్ శ్రీకాకుళం యందు రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ క్యాంపెయిన్ మరియు రోడ్ ట్రాఫిక్ కోసం వాలంటీరింగ్ సపోర్ట్ కార్యక్రమం నిర్వహించడమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ పాల్గొని యువతను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్ ప్రమాదాలు ప్రతిరోజు సుమారుగా 328 మంది ప్రాణాలు కోల్పోతున్నారని భద్రత ప్రచారాలు మరియు అవగాహన ట్రైన్ లు నిర్వహిస్తున్నప్పటికీ భారతదేశం 199 దేశాలలో రోడ్డు ప్రమాదాలు మరణాల సంఖ్యలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. ట్రాఫిక్ నిబంధన తప్పక పాటించాలని పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపడం వల్లనే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ కెవి ఉజ్వల్ మాట్లాడుతూ ద్విచక్ర వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. మితిమీరిన వేగం ప్రమాదకరమన్నారు.

## తప్పుడు పత్రాలతో గ్రామ కంఠం భూమిని ఆక్రమించుకున్నారని నిరసన




**శ్రీకాకుళం జిల్లా, మహా:** తప్పుడు పత్రాలతో గ్రామ కంఠం భూమిని ఆక్రమించుకున్నారని నిరసన గ్రామసభ తీర్మానం లేకుండా మా పంచాయితీ మాజీ సర్పంచ్ గ్రామ కంఠంలో ఉన్న స్థలాన్ని తన అనుచరుడకు పొజిషన్ ఇవ్వాలని వీఆర్వో కి ఒత్తిడి చేసి లంచం ఇచ్చి మరీ పొజిషన్ సర్టిఫికెట్ తో ఆ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకుని, ఆక్రమణకు దిగుతున్నారని నిరసన చేపట్టిన గ్రామస్తులు.

**వాయిస్:** జిల్లాలోని లావేరు మండలం తామాడ పంచాయతీలో పెద్ద ఎత్తున గ్రామ సచివాలయాన్ని గ్రామస్తులు ముట్టడించారు. గ్రామస్తులు అందరూ కలిసి ఈ స్థలం గ్రామానికి ఉపయోగపడే స్థలం కావున నువ్వు ఎలా ఆక్రమిస్తున్నావని మాడుగుల దుర్గాప్రసాద్ అనే వ్యక్తిను నిలదీయడంతో మాజీ సర్పంచ్ గొర్లె శ్రీనివాసరావు సహకారంతో ప్రశ్నించిన గ్రామస్తులు. గ్రామ పెద్దలపైన తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని పంచాయితీ సచివాలయం ముందు గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో నిరసనకు దిగారు.చాలా సంవత్సరాలుగా గ్రామానికి చెందిన గ్రామ కంఠంలో ఉన్న కొంత స్థలంపై కన్నేసిన మాడుగుల దుర్గాప్రసాద్ అనే వ్యక్తికి తమ గ్రామ మాజీ సర్పంచ్ గుట్టు చప్పుడు కాకుండా దారాదత్తం చేయడం ఎంత వరకు సమంజసమని మహిళలు ప్రశ్నిస్తూ, గ్రామ ప్రయోజనాల కోసం ఉపయోగించేందుకు గ్రామ కంఠంలో ఉన్న స్థలాన్ని కేటాయించాలని రెవెన్యూ అధికారులును కోరారు.ఈ నిరసన కార్యక్రమం వద్దకు లావేరు పోలీస్ స్టేషన్ ఎస్సై జి.లక్ష్మణరావు చేరుకొని నిరసన చేస్తున్న వారితో మాట్లాడి సమస్యను అధికారులుతో విచారించి, వారం రోజుల్లో పరిష్కారం చేస్తామని మాట ఇవ్వడంతో నిరసనకారులు తమ నిరసనను విరమించుకున్నారు.ఏది ఏమైనప్పటికీ ఎవరైతే అక్రమంగా గ్రామకంఠంలో ఉన్న స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారో వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే ఎంజీఆర్ ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

- **ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి అమ్మవారి గుడి వరకు భారీ బైక్ ర్యాలీ**
- **నీలమణిదుర్గ గుడిలో 1001 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే**
- **ప్రభుత్వ హాస్పిటల్ లో రొట్టెలు,పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్**
- **వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు**



**పాతపట్నం , మహా:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటి, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను పాతపట్నం నియోజకవర్గం శాసన సభ్యులు వారి కార్యాలయం లో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలలో భాగంగా ఎమ్మెల్యే కార్యాలయంలోనాయకులు, కార్యకర్తలు,అభిమానుల సమక్షంలో కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం నీలమణి దుర్గ అమ్మవారి గుడి వరకు భారీ బైక్ ర్యాలీగా చేరుకుని లోకేష్ బాబు పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించడం తో పాటు 1001 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. అలాగే ఆలయప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించి అనంతరం వృద్ధులు ,పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే స్థానిక సిహెచ్సీలో రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ జన్మదిన వేడుకలకు ఐదు మండలాలకు చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డుకు ఎంపికయిన కర్నూలు జిల్లా

**కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, మహా :** జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కు 2024 సంవత్సరానికి బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ లభించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. గత ఏడాది బాపట్ల కలెక్టర్ గా 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు ఎన్నికల కమిషన్ బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ కు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ను ఎంపిక చేసింది.. ఓటర్ల జాబితా తయారీ, ఓటర్ల జాబితా తయారీకి పలు సూచనలు, నూతన ఓటర్లను చేర్పించడం, అనర్హులను తొలగించడం, ఓటరు జాబితాలో అభ్యంతరాలను పరిష్కరించడం, ఎన్నికలను సజావుగా నిర్వహించడం తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని ఆ అవార్డుకు కలెక్టర్ ను ఎంపిక చేయడం జరిగింది. ఈ నెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం పురష్కరించుకొని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరగనున్న కార్యక్రమంలో కలెక్టర్ పి.రంజిత్ బాషా ఈ అవార్డును స్వీకరిస్తారు.

## నేడు అరసవల్లి శ్రీ సూర్య నారాయణ స్వామివారి హుండీ లెక్కింపు

**ఉప కమీషనర్ భద్రాజి**

**శ్రీకాకుళం, జనవరి 23:** అరసవల్లి శ్రీ సూర్య నారాయణ స్వామి వారి దేవస్థానం హుండీలను నేడు అనగా జనవరి 24వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటలకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ సిబ్బంది, అనువంశిక ధర్మకర్త, పాలక మండలి సభ్యులు, అర్చకులు, భక్తులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో హుండీలను తెరవనున్నట్లు ఈ మేరకు గురువారం ఉప కమీషనర్ భద్రాజి ఒక ప్రకటన జారీ చేశారు.

మహా పత్రిక

WWW.MAHAADAILY.COM | జిల్లా వార్తలు | DISTRICT NEWS | శుక్రవారం, హైదరాబాద్ | 24-01-2025

తెలుగు

## విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి పౌష్టికాహారం అందించాలి




**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు, మహా :** గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి పౌష్టికాహారం అందజేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరిసరాలను పరిశీలించడంతో పాటు వంట గదిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి విద్యార్థి పై ఉపాధ్యాయులు నిత్యం పరిశీలిస్తూ ఉన్నత చదువులు చదివే విధంగా నాణ్యమైన బోధన చేయాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన మేరకు ప్రతిరోజు మెనూ పాటించాలని, సమయానికి ఆహారం అందించడంతో పాటు విద్యను బోధించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన అందించాలని, కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కలెక్టర్ పాఠాలు



**నిర్మల్ మహా :** జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ సమీపంలో గల నిర్మల్ గ్రామీణం, సోన్ కేజీబీవీ పాఠశాలలను కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం తరగతి గదిలో కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మమేకమై వారికి పాఠాలు బోధించారు. విద్యార్థులు పాఠాలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేసుకొని సూచించారు. భవిష్యత్తు లక్ష్యాలు స్పష్టంగా నిర్ణయించుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. పరీక్షల సమయంలో ఆందోళన లేకుండా విశ్వాసంతో ఉండాలని ప్రోత్సహించారు. గణితం ప్రశ్నలను అడిగి విద్యార్థులతో బోర్డుపై జవాబులను చేయించారు. సబ్జెక్ట్ ల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలనీ ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. ఇందులో కేజీబీవీ జిల్లా కోఆర్డినేటర్ సలోమి కరుణ, ప్రత్యేక అధికారులు సుజాత, లతాదేవి, అర్బన్ తహసిల్దార్ రాజు తదితరులున్నారు.

# ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించిన మంత్రి

▪ పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు..డివిజన్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు

రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ



**వరంగల్, హనుమకొండ మహా:** హన్మకొండ రాంనగర్ లోని తన నివాసంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఒక్కొక్కరిగా ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి ఆయా శాఖలు అధికారులను చరవాణి లో సంప్రదించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. సులువుగా పరిష్కరించాల్సిన సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను మంత్రి సురేఖ సున్నితంగా మందలించారు. మరోసారి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనుకాడనని మంత్రి వారికి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేస్తున్న నూతన పథకాలు అర్హులకు అందేలా ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నందున ఈ విషయంలో ఎటువంటి ఆందోళన చెందవద్దని మంత్రి సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల విషయంలో లబ్దిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని మంత్రి తేల్చి చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రణాళికను అమలు చేస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

**తూర్పు నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి**

వరంగల్ (తూర్పు) నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ తెలిపారు. గురువారం నియోజక వర్గ పరిధిలోని 22వ డివిజన్ మర్రి వెంకటయ్య కాలనీ లో ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఏం ఏ )నిధులు రూ.2 కోట్ల 60 లక్షల తో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షల తో చేపట్టనున్న సి సి రోడ్ లు డ్రైనేజీ పనులకు 35 వ డివిజన్ లోని ఏ సి నగర్ లో ప్యాకేజీ 7 లో భాగం గా స్మార్ట్ సిటీ నిధులు రూ.2 కోట్ల 90 లక్షల వ్యయంతో ప్యాకేజీ 7 లో భాగం గా నిర్మించే సి సి రోడ్డు పనులను అదే డివిజన్ లో రూ 30 లక్షల బల్దియా సాధారణ నిధులతో నిర్మించే అంతర్గత రహదారుల పనులను గురువారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పనులు కేటాయించి నిధులు మంజూరు చేయక పోవడం వల్ల కాంట్రాక్టర్లు వివిధ అభివృద్ధి పనులకు టెండర్లు వేయడానికి ముందుకు వచ్చే పరిస్థితి లేదని, ప్రజల అవసరాలు వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని వర్షాకాలం వస్తే పనులు చేపట్టే పరిస్థితి ఉండదని, ఇందుకోసం కాంట్రాక్టర్లను ఒప్పించి మెప్పించి శంకుస్థాపనలు నిర్వహిస్తున్నామని అభివృద్ధి పనులు జరిగితేనే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి నగర పర్యటనకు విచ్చేసిన క్రమం లో నగరానికి నిధుల వరాల జల్లులు ప్రకటించారని అట్టి పనులకు డిపిఆర్ లు తయారు చేసి ముందుకు వెల్లుతున్నామని, కార్పొరేషన్ లో నిధుల కొరత వల్ల బిల్లుల చెల్లింపులు జరగక కాంట్రాక్టర్లు అభివృద్ధి పనులు చేయడం లేదని గుర్తించి పెండింగ్ బిల్లుల చెల్లింపు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ నగరానికి ప్రత్యేకంగా రూ.187 కోట్లను విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఇక ముందు నుండి అభివృద్ధి పనులలో వేగం పెరుగుతుందని, ప్రస్తుతం శంకుస్థాపనలు నిర్వహిస్తున్న తరుణంలో ఆయా కాలనీవాసులు కొన్ని కొత్త పనులకు విజ్ఞప్తులు చేస్తున్నారని ఎప్పటికప్పుడు వాటిని అధికారులు నమోదు చెసుకుంటున్నారని, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు వారి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని, తనతోపాటు మేయర్, కమిషనర్ లు కార్పొరేటర్ల సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. మర్రి వెంకటయ్య కాలనీలో అభివృద్ధి



పనులను శంకుస్థాపనల నేపథ్యంలో పరిసర ప్రాంతాలకు చెందిన ఐదు కాలనీలకు చెందిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు స్థానికంగా ఉన్న డ్రైన్ సమస్యను తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని వెంటనే కమిషనర్ కు తెలియజేసి పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం, విద్య, వైద్యం లను ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని, రేషన్ కార్డుల అందజేత ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులైన నిరుపేదలకు దశలవారీగా సంక్షేమ కార్యక్రమాలను అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డాక్టర్ అశ్విని వాకడే, అదనపు కలెక్టర్ సంధ్య రాణి, కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి, సోమిశెట్టి ప్రవీణ్, ఈ ఈ శ్రీనివాస్, డి ఈ రాజ్ కుమార్, ఏ ఈ హరికుమార్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**వరంగల్, మహా;** బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పోరాట ధీరుడు స్వతంత్ర సమరయోధుడు అయిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా 27 డివిజన్ లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసిన 27 డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, సీనియర్ నాయకులు చింతాకుల సునీల్ కుమార్. అనంతరం సీనియర్ నాయకులు సిహెచ్ సునీల్ కుమార్ స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచి స్వాతంత్ర సమరయోధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ మెడికల్ క్యాంప్



**ఆదిలాబాద్ మహా :** ఆర్టీసీ సిబ్బంది కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా డిస్పెన్సరీల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఈ క్యాంపును అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ తార్నాక హాస్పిటల్ నుండి ముఖ్యఅతిథిగా వచ్చిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శైలజ అన్నారు. ఆదిలాబాద్ డిపో పరిధిలోని ఆర్టీసీ డిస్పెన్సరీలో గ్రాండ్ హెల్త్ చాలెంజస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మెడికల్ క్యాంపును ఆమె ప్రారంభించారు. మనం ఆరోగ్యంగా ఉంటేనే సమాజంలో సేవలందించడానికి అవకాశం ఉంటుందని, అదే లక్ష్యంతో ఉద్యోగుల స్పౌస్‌లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శైలజ పేర్కొన్నారు. ఈ ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ సోలోమన్, డిపో మేనేజర్ కల్పన, ఆర్టీసీ డిస్పెన్సరీ వైద్యురాలు కీర్తి, వెల్ఫేర్ బోర్డ్ మెంబర్స్, ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- నిజమైన లబ్ధిదారులను ఎంపికచేస్తాం
- ఎవరు అపోహలు నమ్మవద్దు
- జిల్లాలో ఎలాంటి వ్యతిరేకత లేదు



**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు, మహా :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను నిజమైన లబ్ధిదారులకు అందజేస్తామని, లబ్ధిదారుల ఎంపికపై వస్తున్న అపోహలను నమ్మవద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం గోవిందరావుపేట మండలం పస్ర గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన గ్రామసభ కు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామసభలలో స్వీకరించిన దరఖాస్తులు కానీ గతంలో ఇచ్చిన దరఖాస్తులను పరిగణ ల్లోకి తీసుకొని తొలి జాబితాలు ప్రకటించడం జరుగుతుందని, పూర్తి పరిశీలన అనంతరమే తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు.



వివిధ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు ఇప్పుడే కాకుండా ఇప్పటికైనా దరఖాస్తు చేసుకోవచ్చని, ఆయా పథకాలకు అర్హత ఉన్న లబ్ధిదారులను కచ్చితంగా గుర్తించి అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని, నిజమేనా అర్హులను గుర్తించిన అనంతరమే గ్రామ సభలలో పేర్లను ప్రకటించడం జరుగుతుందని స్పష్టం చేశారు. గతంలో ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడానికి పలు గ్రామాలకు చెందిన ప్రజలు జిల్లా మండల కార్యాలయల చుట్టూ తిరిగేవారని, నేడు గ్రామాలలోనే అధికారుల సమక్షంలో లబ్ధిదారులు ఎంపిక చేయడం గ్రామీణ ప్రజలకు ఎంతోగాను ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వ పథకాలు రాని పక్షంలో అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రతిరోజు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతున్నాయని, పలు పథకాలను లబ్ధి పొందని అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జోహార్ రెడ్డి, తాహసిల్దార్ సృజన్ మరియు ఆయా శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## బ్యాంకుల భద్రతపై అధికారులు దృష్టి పెట్టాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**హనుమకొండ, మహా:** వినియోగదారుల సొమ్మును కాపాడేందుకు బ్యాంక్ అధికారులు బ్యాంకు భద్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వినియోగదారుల సొమ్మును భద్రపరుస్తున్న సంబంధిత బ్యాంక్ అధికారులు తీసుకోవాల్సిన భద్రత చర్యలపై వరంగల్ పోలీస్ కమిషనర్ ట్రై సిటి పరిధిలో ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంకులు, ప్రవైయిట్ బ్యాంకుల చెందిన బ్యాంకర్ల గురవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ముందుగా వినియోగదారుల సోమ్ము భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను బ్యాంకర్లు వివరించారు. అనంతరం ఇటీవల జరిగిన కొన్ని సంఘటనను ఉదారణగా ప్రస్తావిస్తూ బ్యాంకర్ల తప్పిదాలపై పోలీస్ కమిషనర్ వివరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ బ్యాంకర్లకు పలుసూచనలు చేస్తూ బ్యాంకర్లు తప్పనిసరిగా బ్యాంకులతో పాటు ఏటియంల భద్రత కోసం సెక్యూరీటీ గార్డులను ఏర్పాటు చేయడంతో పాటు వారు ఏవిధంగా విధులు నిర్వహిస్తున్నారని సంబంధిత బ్యాంక్ అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీ చేయాల్సి వుంటుందని.ముఖ్యంగా సిసి కెమెరాల పనీతీరుకు ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, వీలైనంత వరకు బ్యాంక్ లోపల, బయట వైపు సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని. ముఖ్యంగా చోరీ యత్నించే అవకశాలు వున్న ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని. అలాగే సిసి కెమెరాల దృష్యాలను క్లౌడ్ స్టోరేజీ లేదా ప్రత్యామ్నయ స్టోరేజ్ సిస్టంలో భద్రపర్చాలని. బ్యాంక్ పరిసరాల్లో ఎప్పటికప్పుడు పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు వెలుగు కోసం లైట్లను ఏర్పాటు చేయాలని. ప్రస్తుతం నూతన టెక్నాలజీ సంబంధించి అలారములను ఏర్పాటు చేసుకోవడం పాటు, అధిక భద్రత వున్న అల్మారాలను ఏర్పాటు చేసుకోవాల్సి వుంటుందని. బ్యాంక్ ప్రధాణ కార్యాలయ నిబంధనలను అనుసరించి సాయుధ సిబ్బందితో తగిన భద్రతతో ఏటియంల్లో డబ్బును లోడ్ చేసేందుకు డబ్బు ను తరలించే సమయంలో బ్యాంకర్ల నిబంధనలను తప్పక పాటించాల్సి వుంటుందని. బ్యాంక్‌లో అనుమానస్పదంగా సంచరించే వ్యక్తుల పట్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, ఏసిపిలు జితేందర్,తిరుమల్, దేవేందర్ రెడ్డి, విజయ్‌కుమార్, తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా నేతాజీ 128వ జయంతి వేడుకలు



**నిర్మల్ మహా :** సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వీరుడని కొనియాడారు. అజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి తెల్ల దొరల గుండెల్లో నిద్రించిన వీరుడు సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, నారాయణ, దినేష్, గంగాధర్, సాయన్న, సాగర్, ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకే లబ్ధిదారులను గుర్తించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్, మహా:** జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గీసుకొండ మండలం గంగదేవిపల్లిలో గురువారం నిర్వహించిన గ్రామసభలో పాల్గొని గ్రామస్తుల సమస్యలపై సమీక్షించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సభలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా రేషన్ కార్డుల పంపిణీ పథకంలో భాగంగా నాలుగు పథకాల ఎంపికలో నిర్వహించిన సర్వే లోఅర్హులైన లబ్ధిదారులను గుర్తించిన లిస్ట్ లో పేర్లు రాని వారు అధైర్య పడవద్దు అని, ప్రస్తుతం గ్రామ సభలో ఈ నాలుగు పథకాలకు సంబంధించి కౌంటర్లను ఏర్పాటు చేయడమైనదని, ఇంకనూ మిగిలిపోయిన లబ్ధిదారులు ఎవరైనా ఉన్నట్లయితే మళ్లీ దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉందని, ఇట్టి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు తీరులో నిబంధనలు పాటిస్తూ లబ్ధిదారులను ఎంపిక చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడమైనది. గ్రామంలోని పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించుటకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ అన్నారు. గంగాదేవిపల్లికి రెగ్యులర్ పంచాయితీ సెక్రెటరీ లేక ప్రగతి మరుగున పడిపోతుందని ప్రజలు కోరిన విధంగా పర్మనెంట్ పంచాయతీ సెక్రెటరీ నియమించుటకు కృషి చేస్తానని కలెక్టర్ అన్నారు. గ్రామ అభివృద్ధిలో ఇంకేదైనా సమస్యలు ఉన్నట్లయితే వాటిని కూడా పరిగణలోకి తీసుకోనుటకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని వాటికి మరొక రిజిస్టర్ పెట్టి నమోదు చేయాలని ,అట్టి సమస్యలపై వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించుటకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ అన్నారు. గ్రామంలో ఒంటరి మహిళ పెన్షన్, వితంతు పెన్షన్లకు అర్హత కలిగి ఉన్నారని, వాటి గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళ వలసిందిగా గ్రామ ప్రజలు కలెక్టర్ కు విన్నవించగా అట్టి సమస్యల పై స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానన్నారు.

## పోరాటం ఆగదు-మంద కృష్ణ మాదిగ

**వేల గొంతులు, లక్ష డప్పులు కార్యక్రమ సన్నాహక సమావేశానికి హాజరు.. భారీ ర్యాలీ**



**ఆదిలాబాద్ మహా :** ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు పోరాటం ఆపేదిలేదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ స్పష్టం చేశారు. ఫిబ్రవరి ఏడవ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న వేల గొంతులు, లక్ష డప్పులు కార్యక్రమ సన్నాహక సమావేశాన్ని గురువారం స్థానిక ఎస్టీయూ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు పట్టణంలోని అంబేద్కర్ చౌక్ నుండి భారీ ప్రదర్శన చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించిన అనంతరం ర్యాలీ నిర్వహించారు. నేతాజీ చౌక్ మీదుగా ఎస్టీయూ భవన్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు ప్రసగించారు. వర్గీకరణ ప్రాధాన్యతను వివరించారు. ఉద్యమ గీతాలు ఆలపిస్తూ ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ..దేశంలో ఒకే కుటుంబంలో మూడు పదవులు అనుభవించే శక్తి కాంగ్రెస్ పార్టీకే ఉందని సోనియా , రాహుల్ , ప్రియాంకా గాంధీని ఉదహరిస్తే అలాగే రాష్ట్రంలో మాలలకే ఉందని వినోద్ , వివేక్ ,వంశీకృష్ణ కే ఉందని ఉదహరించారు.మే ఫిబ్రవరి ఏడవ తేదీన వేల గొంతులు, లక్ష డప్పులు కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని, కార్యక్రమానికి లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ మాదిగ సంకన డప్పేసుకుని రావాలని ఉత్తేజ పరిచారు. లక్ష డప్పులతో హైదరాబాద్ దద్ధరిల్లిపోవాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ప్రాధాన్యతను వివరిస్తూ....స్వప్నం సాకారమయ్యేంత వరకు పోరాడతామని ఆయన పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు గైక్వాడ్ సూర్యకాంత్ , సీనియర్ నాయకులు సందూరి వినయ్ సాగర్ , గణేష్ , పట్టణ నాయకులు ఆరేపల్లి రాజేష్ , రోడ్డ గంగన్న , శ్రీనివాస్ , మురళి, తరుడి శంకర్ , దీపక్, జై సింగ్ జివారీ, తదితరులు పాల్గొన్నారు.

## చోరీలకు పాల్పడుతున్న కిలాడీ లేడి అరెస్ట్



**హనుమకొండ, మహా:** ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఒంటరి ప్రయాణికులే లక్ష్యంగా చేసుకోని చోరీలకు పాల్పడతున్న మహిళా దొంగను హనుమకొండ పోలీసులు గురువారం అరెస్టు చేసారు. నిందితురాలి నుండి సుమారు 15లక్షల 50 వేల రూపాయల విలువ గల 188 గ్రాముల బంగారు అభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**వివరాలు వెల్లడించిన ఏసిపి..**

ఈ అరెస్టు సంబంధించి హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ వరంగల్ శివనగర్ ప్రాంతంలో నివాసం వుంటున్న చెందిన కట్రోజు విజయ(50) భర్త కార్పెంటర్‌గా పనిచేస్తూ వచ్చిన అదాయంతో అతను మద్యం సేవిస్తుండంతో ఇంటి అవసరాలకు డబ్బు లేక పోవడంతో పాటు, ఇల్లు గడవడం కష్టం కావడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకుంది. ఇందుకోసం బట్టలదుకాణాల్లో చీరల చోరీలతో పాటు బస్సులు, రైలు, ఆటోల్లో ఒంటరిగా ప్రయాణించే ప్రయాణికులే లక్ష్యంగా చేసుకోని బంగారు అభరణాల చోరీలకు పాల్పడేందుకు నిందితురాలు సిద్దపడిరది. ఇందులో భాగంగా నిందితురాలు మొదటి సారిగా ఖమ్మం నుండి రైలులో వరంగల్‌కు వస్తున్న క్రమంలో తోలిసారి మహిళ బ్యాగల్ పర్సు చోరీకి పాల్పడి పోలీసులకు చిక్కి జైలుకు వెళ్ళింది. ఇదే రీతీలో నిందితురాలు ఇంతేజార్‌గంజ్ పరిధిలో7చోరీలకు, మట్టెవాడ,ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు చోప్పున హసన్‌పర్తి, కొత్తగూడెం, ఖమ్మం రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి చోప్పున మొత్తం 14 చోరీలకు పాల్పడి పలుమార్లు జైలు జీవితం గడిపింది. నిందితురాలు జైలు నుండి విడుదల అయిన అనంతరం ఆమెలో ఎలాంటి మార్పు రాకపోవడంతో పాటు, నిందితులు గత సంవత్సరం ఫిబ్రవరి, మార్చి మాసాల్లో హనుమకొండ బస్టాండ్‌లో ఒంటరిగా బస్సు ఎక్కుతున్న ఇద్దరు మహిళల మెడల్లోని బంగారు అభరణాలను చోరీ చేయగా,డిసెంబర్ మాసంలో హనుమకొండ బస్టాండ్ ప్రయాణికురాలి బ్యాగులో రహస్యంగా భద్రపర్చిన బంగారు అభరణాలు చోరీ చేసింది. ఇదే రీతిలో నాలుగు రోజుల క్రితం మరల హనుమకొండ బస్టాండ్‌లో బస్సు ఎక్కుతున్న మహిళ బ్యాగ్ నుండి బంగారు అభరణాలు చోరీ చేసింది.



# జీవిత కాల గరిష్టానికి బంగారం ధర

## 11 నెలల్లోనే 32 శాతం పుత్తడి ధర పెరుగుదల..!

అంతర్జాతీయ సానుకూల పరిస్థితుల నేపథ్యంలో దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు ధగ ధగమని మెరుస్తున్నాయి. గురువారం 99.9శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ. 17 వృద్ధితో రూ.82,900లకు చేరుకుని తాజాగా మరో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. బుధవారం తులం బంగారం ధర రూ. 82,730 వద్ద ముగిసింది. గతేడాది ఫిబ్రవరి 23న రూ.62,720 పలికిన పది గ్రాముల బంగారం ధర గురువారం (2025 జనవరి 23) రూ.82,900 పలికింది. అంటే 11 నెలల్లోనే బంగారం బంగారం తులం ధర రూ. 20,180 (32.17 శాతం) పెరిగింది. వరుసగా ఏడో సెషన్‌లోనూ 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.170 పెరిగి రూ.82,500లతో తాజా జీవిత కాల గరిష్టాన్ని తాకింది. బుధవారం ఇదే బంగారం తులం ధర రూ.82,330 స్థిర పడింది. గత ఏడు సెషన్లలో 99.9 శాతం, 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.2,320 చొప్పున వృద్ధి చెందింది. ఇదిలా ఉంటే గురువారం కిలో వెండి ధర రూ.500 తగ్గి రూ.93,500 పలికింది. బుధవారం కిలో వెండి ధర రూ.94,000 వద్ద స్థిర పడింది. అంతర్జాతీయ మార్కెట్లోనూ గిరాకీ గల బంగారానికి దేశీయ బులియన్ మార్కెట్లో రిటైలర్లు, జ్యువెల్లర్ల నుంచి డిమాండ్ పుంజుకోవడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయని బులియన్ విశ్లేషకులు చెబుతున్నారు. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గురువారం గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.19 (0.02 శాతం) పెరిగి రూ.79,583లకు చేరుకుంది. మరోవైపు కిలో వెండి ఫ్యూచర్స్ ధర రూ.422 (0.46 శాతం) తగ్గి రూ.91,522 లకు చేరుకుంది. బుధవారం కిలో వెండి ధర రూ.91,944 వద్ద స్థిర పడింది. అంతర్జాతీయ మార్కెట్లలో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 13.20 డాలర్లు (0.48 శాతం) తగ్గి 2,757.70 డాలర్లకు చేరుకుంది.

యూఎస్ డాలర్, యూఎస్ ట్రెజరీ బాండ్ల ధరల్లో రికవరీతో బంగారం ధరలు ఫ్లాట్ నుంచి నెగెటివ్‌గా మారాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమొడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ చెప్పారు. బుధవారం యూఎస్ డాలర్ ఇండెక్స్, ట్రెజరీ బాండ్లు పాజిటివ్‌గా ముగిశాయి. దీనివల్ల గురువారం బంగారం ధర పెరిగిందని సౌమిల్ గాంధీ తెలిపారు. వచ్చే ఒకటి, రెండు రోజుల్లో బంగారం రికార్డు గరిష్టాలకు చేరుతుందని అగుమెంట్ రీసెర్చ్ హెడ్ రెనిషా చైనానీ చెప్పారు. వివిధ దేశాల నుంచి దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కూడా బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు పుంజుకోవడానికి కారణమయ్యాయి. సిల్వర్ కామెక్స్‌లో ఔన్స్ వెండి ధర 1.03 శాతం పతనంతో 31.10 డాలర్లు పలికింది. కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించారని రెనిషా చైనానీ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించే విధానాలతో ద్రవ్యోల్బణం పెరిగిపోయే అవకాశం ఉందని, యూఎస్ ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లు తగ్గించకపోవచ్చునని చెప్పారు.

# భారత్ మార్కెట్లోకి శాంసంగ్ గెలాక్సీ ఎస్25 ఆల్ట్రా.. ఇవీ స్పెషిఫికేషన్స్.. ధరెంతంటే..?!




దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్ మేజర్ శాంసంగ్ తన శాసంగ్ గెలాక్సీ ఎస్ 25 ఆల్ట్రా సిరీస్ ఫోన్లను భారత్ మార్కెట్‌లో ఆవిష్కరించింది. ఈ ఫోన్లు స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్, 12 జీబీ ర్యామ్ విత్ ఒక టిగా బైట్ స్టోరేజీతో వస్తోంది. ఆపిల్ ఐఫోన్ 15ప్రో లేదా ఐఫోన్ 16ప్రో ఫోన్లలో మాదిరిగా అప్‌గ్రేడెడ్ 50మెగా పిక్సెల్ ఆల్ట్రావైడ్ కెమెరా ఉంటది. శాంసంగ్ గెలాక్సీ ఎస్ 25 ఆల్ట్రా ఫోన్ ఆండ్రాయిడ్ 15 బేస్డ్ వన్‌యూఐ 7 వర్షన్‌పై పని చేస్తుంది. శాంసంగ్ యాప్స్ గూగుల్ జెమినీ ఏఐ అసిస్టెంట్ మద్దతుతో పని చేస్తాయి. శాంసంగ్ గెలాక్సీ ఎస్25 ఆల్ట్రా ఫోన్ 12జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.1,12,300 (1,299 అమెరికా డాలర్లు), 12జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.1,43,400 (1659 యూఎస్ డాలర్లు) పలుకుతుంది. భారత్ మార్కెట్‌లో శాంసంగ్ గెలాక్సీ ఎస్25 ఆల్ట్రా ఫోన్ ధర రూ.1,29,999 వద్ద ప్రారంభం అవుతుంది. శాంసంగ్ గెలాక్సీ ఎస్25 ఆల్ట్రా పోన్ టైటానియం బ్లాక్ టైటానియం గ్రే, టైటానియం సిల్వర్ బ్లూ, టైటానియం వైట్ సిల్వర్ కలర్ ఆప్షన్లతోపాటు టైటానియం జేడ్ గ్రీన్, టైటానియం జెట్ బ్లాక్, టైటానియం పింక్ గోల్డ్ కలర్ ఆప్షన్లలోనూ లభిస్తుంది.

అమెరికాలో గురువారం నుంచి ఫోన్ ప్రీఆర్డర్లు ప్రారంభం అయ్యాయి. ఫిబ్రవరి ఏడో తేదీ నుంచి ఫోన్లు లభిస్తాయి. శాంసంగ్ గెలాక్సీ ఎస్25 ఆల్ట్రా ఫోన్ ఆండ్రాయిడ్ 15 బేస్డ్ న్యూ యూఐ 7 ఇంటర్ ఫేస్ వర్షన్‌పై పని చేస్తుంది. ఏడేండ్ల పాటు ఆండ్రాయిడ్ ఓఎస్, సెక్యూరిటీ అప్డేట్స్ అందిస్తుంది. క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్‌తో వస్తోంది. 6.9 అంగుళాల (1400×3120 పిక్సెల్స్) డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ స్క్రీన్ విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 2600 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, కార్నింగ్ గొరిల్లా ఆర్మ్యార్ 2 ప్రొటెక్షన్ కలిగి ఉంటుంది. 200 మెగా పిక్సెల్ మెయిన్ కెమెరా విత్ 2ఎక్స్ ఇన్ సెన్సర్ జూమ్, ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేసన్ (ఓఐఎస్), అప్ డేటెడ్ 50 మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా విత్ 5ఎక్స్ ఆప్టికల్ జూమ్ అండ్ ఓఐఎస్, 10మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా విత్ 3ఎక్స్ ఆప్టికల్ జూమ్ అండ్ ఓఐఎస్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 12 మెగా పిక్సెల్ కెమెరా ఉంటుంది. 5జీ, 4జీ ఎల్‌టీఈ, వైఫై 7, బ్లూటూత్ 5.4, ఎన్ఎఫ్‌సీ, యూడబ్ల్యూబీ, జీపీఎస్, యూఎస్బీ టైప్‌సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. శాంసంగ్ ఎస్ పెన్ స్టైలస్‌కు మద్దతుగా ఉంటుంది. 45వాట్ల (వైర్డ్, చార్జర్ వేర్వ్గా లభిస్తుంది) చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. ఫాస్ట్ వైర్ లెస్ చార్జింగ్ 2.0 (15వాట్లు), వైర్ లెస్ పవర్ సేర్ సపోర్ట్ కలిగి ఉంటుంది.

# ఆచితూచి నియామకాలు

## 80 శాతం నిపుణుల కొరత.. కృత్రిమ మేధకు ఫుల్ డిమాండ్



దేశంలోని కార్పొరేట్ సంస్థలు కొత్త ఉద్యోగాల నియామకంలో ఆచితూచి స్పందిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా ప్రతిభావంతుల కోసం 53 శాతం డిమాండ్ ఉన్నా, దేశీయంగా 80 శాతం కంపెనీలు కొత్త ఉద్యోగాల నియామకంలో ప్రతిభావంతులైన నిపుణుల కొరతను ఎదుర్కొంటున్నాయి. 2022 నుంచి ప్రపంచ సగటు 74 శాతానికి పైగా నిపుణుల కొరత సమస్యతో భారతీయ కంపెనీలు సతమతం అవుతున్నాయని మాన్‌పవర్ గ్రూప్ నిర్వహించిన 'ప్రతిభావంతుల కొరతపై అధ్యయనం'లో తేలింది. దేశంలోని నాలుగు రీజియన్ల పరిధిలో మూడు వేల సంస్థల నుంచి సేకరించిన డేటా ఆధారంగా మాన్‌పవర్ గ్రూప్ అధ్యయనం జరిపింది. ఈ ఏడాది తమ అవసరాలకు సరిపడా నిపుణుల కోసం 80శాతం కంపెనీలు కష్ట పడుతున్నాయి. ప్రత్యేకించి దక్షిణ భారతంలో నిపుణుల కొరత 85శాతం వరకూ ఉంది. దీనిపై తక్షణం ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని మాన్‌పవర్ గ్రూప్ ఇండియా అండ్ మిడిల్‌ఈస్ట్ ఎండీ సందీప్ గులాటీ చెప్పారు. ఐటీ, ఇంధన రంగం, యుటిలిటీస్ పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రత్యేకించి ఐటీ రంగంలో స్పెషలైజ్డ్ నైపుణ్యం గల వారికోసం డిమాండ్ ఎక్కువగా ఉంది. కొరతను పరిష్కరించుకోవడానికి ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగుల్లో 39 శాతం మందికి రీస్కిలింగ్ అవకాశాలు కల్పిస్తున్నాయని ఐటీ కంపెనీలు. దీంతో రిక్రూట్‌మెంట్ ఖర్చులు తగ్గించుకోవడంతోపాటు అంతర్గత శక్తి సామర్థ్యాలను ప్రోత్సహిస్తున్నాయి. కేవలం 22శాతం కంపెనీలు మాత్రమే 38 శాతం కొత్త ఉద్యోగుల నియామకానికి, ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగుల్లో 29 శాతం మందికి వేతనాలు పెంచుతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో నైపుణ్యం ఉన్న వారి కోసం యాజమాన్యాలు ఆరా తీస్తున్నాయి.

# అప్‌డేటెడ్ హోండా యాక్టీవా 110 ఆవిష్కరణ..

## రూ.80,950లకు లభ్యం..!



ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ హండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) భారత్ మార్కెట్‌లో అప్‌డేటెడ్ ఉద్గారాల నియంత్రణ నిబంధనలకు అనుగుణంగా హోండా యాక్టీవా 110 స్కూటర్‌ను ఆవిష్కరించింది. దీని ధర రూ.80,950 (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఓబీడీ2బీ కంప్లియంట్‌గా వస్తున్న హోండా యాక్టీవా 110.. డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్ కలిగి ఉంటుంది. డీఎల్ఎక్స్ వేరియంట్ మాదిరిగానే అప్‌డేటెడ్ యాక్టీవా 110 స్కూటర్ ఉంటుంది. మూడు వేరియంట్లు - ఎస్‌టీడీ, డీఎల్ఎక్స్, హెచ్‌స్మార్ట్‌ల్లో లభిస్తుంది. పెరల్ ప్రిసియస్ వైట్, డీసెంట్ బ్లూ మెటాలిక్, పెరల్ ఇగ్నిషియస్ బ్లాక్, మ్యాట్ యాక్సిస్ గ్రే మెటాలిక్, రెబెల్ రెడ్ మెటాలిక్ పెరల్ సిరెన్ బ్లూ రంగుల్లో లభిస్తుంది. హోండా యాక్టీవా 110 స్కూటర్ ఓబీడీ కర్బన ఉద్గారాల నియంత్రణ నిబంధనలకు అనుగుణంగా అప్‌డేట్ కావడంతోపాటు 109.51సీసీ సింగిల్ సిలిండర్ ఇంజిన్‌తో వస్తోంది. 8000 ఆర్పీఎం వద్ద 7.8 బీహెచ్‌పీ విద్యుత్, 5500 ఆర్పీఎం వద్ద 9.05 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ఫ్యుయల్ ఎఫిషియెన్సీ కోసం ఐడిల్ స్టార్ట్ అండ్ స్టాఫ్ ఆప్షన్ ఉంటుంది. ఈ స్కూటర్ యూఎస్బీ టైప్‌సీ చార్జింగ్ పోర్ట్‌తో వస్తోంది. నేవిగేషన్, కాల్, ఎస్ఎంఎస్ అలర్ట్స్ తదితర విషయాలు తెలుసుకునేందుకు హోండా రోడ్ సింక్ యాప్‌తోపాటు కంపాటిబు డాష్ బోర్డ్ ఉంటుంది. ఈ స్కూటర్ దేశవ్యాప్తంగా 'హెచ్ఎంఎస్ఐ' డీలర్ల వద్ద లభిస్తుంది. టీవీఎస్ జూపిటర్, హీరో ప్లేజర్ ప్లస్ వంటి స్కూటర్లకు పోటీ ఇస్తుంది.




## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



# మరో మహమ్మారి తప్పదా..? కరోనా కంటే వేగంగా వ్యాపిస్తున్న వైరస్..!




గతేడాది చివరలో చైనా, భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో హ్యూమన్ మెటా న్యూమోవైరస్ కేసులు నమోదయ్యాయి. దాంతో ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ ఏడాది ప్రారంభమైన జనవరి నుంచి వైరస్ వ్యాప్తి తగ్గుతూ వచ్చింది. వైరస్ నుంచి బయటపడ్డామనే లోగానే.. మరో వైరస్ వ్యాప్తి చెందుతున్నది. అనేక దేశాల్లో హెచ్5ఎన్1 కేసులు పెరుగుతున్నాయని భయాందోళనలు నెలకొంటున్నాయి. హెచ్ఎంపీవీతో ప్రపంచం వైరస్ గురించి ఆందోళనపడుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ మీడియా నివేదికలను గమనిస్తే.. హెచ్5ఎన్1 వైరస్ జాతుల్లో తొమ్మిది కంటే ఎక్కువ ఉత్పరివర్తనాలను శాస్త్రవేత్తలు గురించినట్లు సమాచారం. కొత్త వేరియంట్లు వైరస్ వ్యాప్తి వేయడంతో పాటు కొత్త సమస్యలను పెంచే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. బర్డ్‌ఫ్లూ కారణంగా అమెరికాలో ఈ నెలలో తొలి మరణం నమోదైన విషయం తెలిసిందే. బర్డ్‌ఫ్లూ, ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజా పేరుతో హెచ్5ఎన్1 వైరస్‌ను పిలుస్తుంటారు. అయితే, సాధారణంగా ఇది పక్షులు, జంతువుల్లో ఎక్కువగా కనిపిస్తుంది. మనుషులకు చాలా అరుదుగా సోకుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. వైరస్ కోళ్లు, పక్షులతో పాటు ఆవులు సహా ఇతర జంతువులకు సైతం సోకడం ఆందోళన కలిగిస్తుంది. గత కొద్ది సంవత్సరాలుగా ఈ వైరస్ మనుషుల్లోనూ వ్యాప్తి చెందుతున్నది. కానీ, మరణాల రేటు తక్కువగా ఉందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇజ్రాయెల్‌లో బర్డ్ ఫ్లూ కేసులు పెరిగాయి. జార్జియాలోనూ అనేక కోళ్ల ఫామ్‌లలో వైరస్‌ను గుర్తించారు. జార్జియా వ్యవసాయశాఖ దీనిపై సమాచారం అందించింది. అందరూ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. అమెరికాలోనూ అనేక ప్రాంతాల్లో హెచ్5ఎన్1 కొత్త వేరియంట్లు గుర్తించినట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి. బర్డ్ ఫ్లూ వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైరస్ కారణంగా పెద్ద ఎత్తున మరణాలు సంభవించే ప్రమాదం ఉంటుందని చెబుతున్నారు. కొందరు నిపుణులు కొవిడ్ కంటే వంద రెట్లు ఎక్కువ వేగంగా సోకుతుందని.. ప్రమాదకరమైందని పేర్కొంటున్నారు. ఇటీవల బర్డ్‌ఫ్లూ కొత్త ఉత్పరివర్తనాలపై ఓ బ్రీఫింగ్‌లో నిపుణులు.. ఆందోళన వ్యక్తం చేస్తూ హెచ్చరికలు జారీ చేశారు. వైరస్ ప్రపంచవ్యాప్తంగా అంటువ్యాధి విస్తరించే స్థాయికి చేరుతుందన్నారు. పిట్స్‌బర్గ్‌లోని ప్రముఖ బర్డ్ ఫ్లూ నిపుణుడు డాక్టర్ సురేష్ కూచిపూడి మాట్లాడుతూ హెచ్5ఎన్1 ప్రస్తుతం మనుషుల్లోనూ ప్రమాదం పెంచుతుందన్నారు. టెక్సాస్ బయోమెడికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లోని పరిశోధకులు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న బర్డ్ ఫ్లూ సంక్రమణ ప్రమాదం, కారణాలపై పరిశోధనలు నిర్వహించారు. గత కొన్ని నెలలుగా ప్రపంచవ్యాప్తంగా బర్డ్‌ఫ్లూ ఉద్భవిస్తుందని.. ఇది ఆందోళనకరమైన విషయంగా పరిశోధకుల బృందం పేర్కొంది. ఎలుకలపై నిర్వహించిన అధ్యయనం తర్వాత.. వైరస్‌లోని వేరియంట్లు మానవ కణాల్లోనూ వేగంగా పెరుగుతాయని గుర్తించారు. గత కొన్ని నెలల్లో పశువులు, పచ్చి పాలలో వైరస్‌ను గుర్తించడం అందరినీ షాక్‌కు గురి చేస్తున్నది. ఇటీవల నెలల్లో అమెరికాలోని పలు ప్రాంతాల్లో ఉన్న పశువుల్లో బర్డ్ ఫ్లూ (H5N1) వైరస్ గుర్తించి.. హెచ్చరికలు జారీ చేశారు. ఈ వైరస్‌ను ఆవుల్లో గుర్తించడం ఇదే తొలిసారని సీడీసీ సైతం పేర్కొంది. వైరస్ ఆవు నుంచి మనుషులకు సైతం వ్యాపించిందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. గతేడాది జూన్‌లో భారత్‌లో బర్డ్‌ఫ్లూ కేసులు పెరిగాయి. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం అడ్వైజరీని జారీ చేసింది. నాలుగు రాష్ట్రాలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. వైరస్ పభావిత రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ (నెల్లూరు జిల్లా), మహారాష్ట్ర (నాగ్‌పూర్ జిల్లా), జార్ఖండ్ (రాంచీ జిల్లా), కేరళ (అలప్పుళ, కొట్టాయం, పతనంతిట్ట జిల్లాలు) ఉన్నాయి. కోళ్లు, పక్షుల్లో అసాధారణ మరణాలపై దృష్టి పెట్టాలని సూచించింది.



# చోరీ అనుమానంతో.. మహిళ, ముగ్గురు కూతుళ్ల ముఖాలకు నల్లరంగు పూసి ఊరేగింపు


**చండీగఢ్:** పని చేసే ఫ్యాక్టరీలో చోరీ చేశారన్న అనుమానంతో మహిళ, ఆమె ముగ్గురు కుమార్తెల పట్ల అవమానకరంగా ప్రవర్తించారు. వారి ముఖాలకు నల్లరంగు పూశారు. 'నేను దొంగను' అన్న ఫ్లకార్డులను మెడలో వేసి అక్కడ ఊరేగించారు. ఈ సంఘటనపై విమర్శలు వెల్లువెత్తడంతో పోలీసులు స్పందించారు. పంజాబ్‌లోని లూథియానాలో ఈ సంఘటన జరిగింది. బహదూర్కే రోడ్డులోని పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న గార్మెంట్ ఫ్యాక్టరీలో ఒక మహిళ, ఆమె ముగ్గురు కూతుళ్లు పని చేస్తున్నారు. కాగా, కొన్ని దుస్తులను వారు దొంగిలించినట్లు యజమాని, మేనేజర్ ఆరోపించి శిక్ష విధించారు. ఈ నేపథ్యంలో ఆ మహిళ, ఆమె కుమార్తెలైన ముగ్గురు బాలికలను ఫ్యాక్టరీ ఆవరణలో బంధించారు. వారి ముఖాలకు నల్ల రంగు పూశారు. 'నేను దొంగను. నా తప్పును అంగీకరిస్తున్నా' అని రాసి ఉన్న ఫ్లకార్డులను వారి మెడలో వేసి అక్కడ ఊరేగించారు. మరోవైపు ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పోలీసులు స్పందించారు. ఫ్యాక్టరీ యజమాని పర్వీందర్ సింగ్, మేనేజర్ మన్‌ప్రీత్ సింగ్, ఈ చర్యను వీడియో తీసి షేర్ చేసిన ముహమ్మద్ కైష్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. వీరిలో ఇద్దరిని అరెస్టు చేసినట్లు చెప్పారు. కాగా, పంజాబ్ రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్మన్ కన్వర్‌దీప్ సింగ్ ఈ సంఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలకు 'తాలిబాన్ తరహాలో శిక్ష' విధించినట్లు అభివర్ణించారు. పిల్లల హక్కులను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్‌ను ఆదేశించారు. పంజాబ్ రాష్ట్ర మహిళా కమిషన్ కూడా ఈ సంఘటనపై స్పందించింది. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది.

# ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు..

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సొంత సైన్యంలా ఢిల్లీ పోలీసులు..!



కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆదేశాల మేరకు పోలీసులు తమ కారుపై దాడి చేయడానికి విపక్షాల కార్యకర్తలను పోలీసులు అనుమతిస్తున్నారని ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఢిల్లీ పోలీసులను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తన వ్యక్తిగత సైన్యంగా మార్చేశారన్నారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలపై బీజేపీ స్పందించలేదు. అయితే, పోలీసు అధికారులు మాత్రం కేజ్రీవాల్ ఎన్నికల సభలో ఆయన భద్రత కోసం పోలీసులను నియమించామని చెప్పారు. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో చేసిన పోస్టుపై దర్యాప్తు చేస్తామని పేరు చెప్పడానికి ఇష్ట పడని ఓ అధికారి చెప్పారు. హరినగర్, రాజౌరీ గార్డెన్, మాదిపూర్ ప్రాంతాల్లో గురువారం అరవింద్ కేజ్రీవాల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హరినగర్‌లో బహిరంగ సభ తర్వాత 'ఎక్స్' ఖాతాలో 'కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆదేశాల మేరకు హరినగర్ బహిరంగ సభలో తన కారుపై దాడి చేసేందుకు పోలీసులు విపక్ష కార్యకర్తలను అనుమతించారు' అని కేజ్రీవాల్ పోస్ట్ చేశారు. 'కేంద్ర ఎన్నికల సంఘంపై, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ జాతీయ అధ్యక్షుడిపై పెద్ద సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఆ పార్టీ నేతలు తరుచుగా దాడి చేస్తున్నా ఎన్నికల సంఘం స్పష్టమైన చర్యలు తీసుకోలేక పోతోంది' అని కేజ్రీవాల్ అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కేజ్రీవాల్‌కు భద్రత కల్పిస్తూ ఏర్పాటు చేసిన పోలీసులను పంజాబ్ డీజీపీ ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది.




# బీహార్ వైశాలి జిల్లా కేంద్రంలో నాటు బాంబులు..!

బీహార్‌లోని వైశాలి జిల్లా కేంద్రం హాజీపూర్‌లో పోలీసులు గురువారం ఏడు నాటు బాంబులు కనుగొన్నారు. మేహ్‌నగర్ ప్రాంతంలో ఈ బాంబులు దొరకడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. నాటు బాంబులు ఉన్న సంగతి తెలియగానే ఫోరెన్సిక్ నిపుణులను ఘటనా స్థలానికి రప్పించి వాటిని తొలగించామని వైశాలి జిల్లా ఎస్పీ లలిత్ మోహన్ శర్మ చెప్పారు. ఈ అంశంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై స్థానికుల స్టేట్‌మెంట్లను పోలీసులు నమోదు చేశారు. గతేడాది నవంబర్‌లో కూడా భగల్‌పూర్ జిల్లాలోని మధుసూదన్‌పూర్ ప్రాంతంలోని పశువుల కొట్టంలో నాటు బాంబుల తరహా వస్తువులు, ఏడు ఖాళీ క్యాట్రిడ్జ్‌లు, నాలుగు చిన్న పెట్టెలను పోలీసులు కనుగొన్నారు.

## రానా నాయుడు 2లో అవేం కనిపించవు : వెంకటేశ్

టాలీవుడ్ సీనియర్ కథానాయకుడు దగ్గుబాటి వెంకటేశ్ ప్రస్తుతం సంక్రాంతికి వస్తున్నాం సినిమా సక్సెస్‌ని ఎంజాయ్ చేస్తున్నాడు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి హౌజ్ ఫుల్ కలెక్షన్లతో దూసుకుపోతుంది. ఫ్యామిలీ ఆడియన్స్‌కి దగ్గరవడం.. అనిల్ కామెడీ వర్కవుట్ అవ్వడంతో తాజాగా రూ.230 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ సందర్భంగా చిత్రబృందం సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ మీట్‌లో వెంకటేశ్ మాట్లాడుతూ.. ఈ సినిమాలోని బుల్లిరాజు పాత్రకు సినిమా నుండి అద్భుతమైన స్పందన వచ్చింది. చాలామంది ఆ పాత్రను ఇష్టపడుతున్నారు. అయితే కొన్ని విమర్శలు కూడా వచ్చాయి. సినిమాలో బుల్లి రాజు వాడే భాష గురించి ప్రస్తుతం ట్రెండ్ అవుతుంది అంటూ తెలిపాడు. అయితే వెంకటేష్ తన అన్న కొడుకు రానా దగ్గుబాటితో కలిసి రానా నాయుడు అనే వెబ్ సిరీస్ చేసిన విషయం తెలిసిందే. ఈ సిరీస్ బోల్డ్‌గా ఉండడంతో పాటు ఇందులో వాడిన భాషవలన విపరీతమైన విమర్శలను ఎదుర్కొంది. అయితే ఈ సిరీస్‌పై ఒక రిపోర్టర్ స్పందిస్తూ.. రానా నాయుడు వలన పిల్లలను పాడు చేశారు కదా అని అడుగుతాడు. దీనికి వెంకటేశ్ స్పందిస్తూ.. నేను అయితే పిల్లలను పాడు చేయలేదు. నాకు అయితే అలా అనిపించలేదు. ఆ సిరీస్ నేను జెన్యూన్‌గా చేశాను. సీజన్ 1లో ఎక్కువ బోల్డ్ ఉంది అనడంతో సెకండ్ సీజన్‌లో తగ్గించాను. రానా నాయుడు 2లో అవేం కనిపించవు అంటూ వెంకటేశ్ చెప్పుకొచ్చాడు.



## నేను రిటైర్ కావడం సంతోషంగా ఉంది

### ఛావా మూవీ ఈవెంట్‌లో రష్మిక మందన్నా షాకింగ్ కామెంట్స్

బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం ఛావా. లక్ష్మణ్ ఉటేకర్ద ర్శకత్వం వహిస్తుండగా.. మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ మూవీ ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో రష్మిక తనకు ఇంత ముఖ్యమైన పాత్ర పోషించే అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు కృతజ్ఞతలు తెలియజేసింది. అంతేకాదు తన పాత్ర ప్రాధాన్యత గురించి తెలియజేస్తూ.. ఫన్నీగా కామెంట్ చేసింది. ఈ అవకాశం ఒక గౌరవంగా భావిస్తున్నా. దక్షిణాది నుండి వచ్చిన ఓ అమ్మాయికి మహారాణిగా యేసుబాయి పాత్ర పోషించే అవకాశం రావడం నా జీవితంలో నేను కోరుకునే అత్యంత గౌరవప్రదమైన.. గొప్ప ప్రత్యేకత కలిగిన విషయం. Chhaava తర్వాత నేను రిటైర్ కావడం సంతోషంగా ఉందని లక్ష్మణ్ సర్‌కు చెబుతున్నానంది రష్మిక మందన్నా అన్నారు. 'నేను ఏడ్చే వ్యక్తిని కాదు, కానీ ఈ ట్రైలర్ నన్ను ఏడిపించేసింది. విక్కీ కౌశల్ దేవుడిలా కనిపిస్తున్నాడు.. అతను ఛావా.' అంటూ చెప్పుకొచ్చింది రష్మిక మందన్నా. ఇంతకీ రష్మిక మందన్నా కేవలం తన పాత్రనుద్దేశించి మాత్రమే ఇలా మాట్లాడిందా..? లేదంటే నిజంగా రిటైర్‌మెంట్ తీసుకుంటుందా..? అంటూ నెట్టింట తెగ చర్చ నడుస్తోంది. ఛావా ఫిబ్రవరి 14న విడుదలవుతోంది.



## గాంధీ తాత చెట్టు సినిమాపై మహేశ్ బాబు ప్రశంసలు





అగ్ర దర్శకుడు సుకుమార్ కూతురు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం గాంధీ తాత చెట్టు. ఈ సినిమా ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు అందుకున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో నటనకు గాను దుబాయ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, దాదా సాహెబ్ ఫాల్కే, ఇండియన్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ తొలి సినిమా బాలనటిగా సుకృతి వేణి బండ్రెడ్డి అవార్డు అందుకుంది. అయితే ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా జనవరి 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మీడియాతో పాటు సినిమా ప్రముఖులకు ప్రత్యేక ప్రివ్యూ ప్రదర్శించారు. అయితే ఈ సినిమా చూసిన మహేశ్ బాబు తాజాగా సినిమాతో పాటు సుకృతి వేణిపై ప్రశంసలు కురిపించారు. గాంధీ తాత చెట్టు అనే చిత్రం ఎప్పుడు మీతోనే ఉంటుంది. అహింస అనే పదునైన థీమ్ ను దర్శకురాలు పద్మ మల్లాది ఎంతో అందంగా ప్రజెంట్ చేశారు. నా చిన్ని స్నేహితురాలు సుకృతి వేణి నటన చూసి చాలా గర్వపడుతున్నాను. నువ్వు నటిగా ఎదగడం, ఇంత శక్తివంతమైన నటనను ప్రదర్శించడం చూసి నాకు చాలా గర్వంగా ఉంది. . ఈ లిటిల్ మాస్టర్ పీస్ ను థియేటర్లలో మిస్ అవ్వకుండా చూడండి అంటూ మహేశ్ రాసుకొచ్చాడు.

## భర్త, ముగ్గురు పిల్లలతో తిరుమలలో గడపాలని ఉంది..!

అలనాటి అందాల తార శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్ గురించి పెద్దగా పరిచయం అవసరం లేదు. శ్రీదేవి వారసురాలిగా సినీరంగ ప్రవేశం చేసిన జాన్వీ.. తనదైన నటనతో కొద్ది సమయంలోనే అగ్ర హీరోయిన్‌గా ఎదిగింది. ప్రస్తుతం బాలీవుడ్, టాలీవుడ్ అనే తేడా లేకుండా వరుస సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నది. తెలుగులో దేవర మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. రామ్ చరణ్ సరసన నటిస్తున్నది. తాజా కరణ్ జోహార్ షోలో జాన్వీ కపూర్ పాల్గొన్నది. ఈ సందర్భంగా పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తనకు తిరుపతిలో పెళ్లి చేసుకోవాలని ఉందని తన కోరికను బయటపెట్టింది. ముగ్గురు పిల్లలను కనాలని ఉందని.. పిల్లలు, భర్తతో కలిసి తిరుమలలోనే హాయిగా గడపాలని ఉందని చెప్పింది. నిత్యం అరటి ఆకులో భోజనం చేస్తూ.. గోవిందా గోవిందా అని స్మరించుకోవాలని ఉందని తెలిపింది. మణిరత్నం సినిమాల్లోని పాటలు వింటూ కూర్చోవాలని ఉందని చెప్పకొచ్చింది. తన భర్తను లుంగీలోనే చూడాలని ఉందని.. చూసేందుకు చాలా రొమాంటిక్‌గా ఉంటుందని జాన్వీ చెప్పకొచ్చింది.




## క్రీడా వార్తలు | SPORTS NEWS

## రంజీలోనూ ఫ్లాప్ షో..

### 3 పరుగులకే రోహిత్ శర్మ ఔట్

**ముంబై:** రోహిత్ శర్మఫ్లాప్ షో కొనసాగుతోంది. రంజీలోనూ అతను రాణించలేకపోయాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో ముగిసిన టెస్టు సిరీస్‌లో వరుసగా విఫలమైన రోహిత్ శర్మ.. దేశవాళీ క్రికెట్‌లో కూడా అదే ఫామ్‌ను కొనసాగించాడు. రంజీ ట్రోఫీలో భాగంగా ఇవాళ జమ్మూకశ్మీర్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను మూడు పరుగులకే ఔటయ్యాడు. 19 బంతులు ఆడిన రోహిత్ .. బంతుల్ని బౌండరీకి తరలించడంలో విఫలం అయ్యాడు. కశ్మీర్ బౌలర్ వేసిన బౌన్సర్‌కు అతను చిక్కాడు. ఫాస్ట్ బౌలర్ ఉమర్ నాజిర్ మీర్ అతన్ని ఔట్ చేశాడు. షార్ట్ ఆఫ్ లెన్త్ బంతిని .. హుక్ షాట్ ఆడబోయి రోహిత్ మిడాఫ్‌లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. యుధిర్ సింగ్ అతని క్యాచ్ పట్టేశాడు. ఓపెనింగ్ పార్ట్నర్ యశస్వి జైస్వాల్ కూడా స్వల్ప రన్స్‌కే నిష్క్రమించాడు. జైస్వాల్ 4 రన్స్‌కే ఔటయ్యాడు. అకిబ్ నబీ బౌలింగ్‌లో అతను ఎల్బీడబ్ల్యూ ఔటయ్యాడు. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ముంబై కష్టాల్లో ఉన్నది. ఓ దశలో 47 పరుగులకే ఆ జట్టు ఏడు వికెట్లను కోల్పోయింది. అయితే 8వ



వికెట్‌కు శార్దూల్ ఠాకూర్, తనుష్ కొటియాన్ కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. తాజా సమాచారం ప్రకారం 28 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 110 రన్స్ చేసింది. ఠాకూర్ 41, తనుష్ 26 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు.

### యువ ఆటగాడి ప్లేస్ ఆక్రమించడంటూ ఆగ్రహం..!

రంజీ ట్రోఫీలో భాగంగా ముంబయి-జమ్మూ కశ్మీర్ మధ్య గురువారం మ్యాచ్ మొదలైంది. దాదాపు పదేళ్ల తర్వాత టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ దేశవాళీ క్రికెట్ ఆడుతుండడంతో మ్యాచ్‌ను చూసేందుకు చాలామంది అభిమానులు స్టేడియానికి చేరుకున్నారు. క్రీజులో ఎక్కువగా సేపు చూడాలన్న అభిమానుల ఆశ తీరలేదు. రోహిత్ కేవలం మూడు పరుగులకే పెవిలియన్‌కు చేరాడు. గత కొంతకాలంగా పేలవమైన ఫామ్‌తో ఇబ్బందులుపడుతున్న హిట్‌మ్యాన్ రంజీల్లోనూ విఫలం కావడంతో అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించారు. అంతర్జాతీయ మ్యాచుల్లో, దేశవాళీ మ్యాచుల్లో ప్రదర్శన ఏమాత్రం బాగా లేదని మండిపడుతున్నారు. రోహిత్ ప్లేస్‌లో తుది జట్టుకు దూరమైన ఆయుష్ మాత్రేకు అభిమానులు మద్దతు ప్రకటించారు. యువ ఆటగాడి స్థానాన్ని రోహిత్ ఆక్రమించుకున్నాడని అభిమానులు విమర్శించారు. వాస్తవానికి జమ్మూ కశ్మీర్‌తో జరుగుతున్న రంజీ మ్యాచ్‌లో రోహిత్‌పై చాలా అంచనాలున్నాయి. దేశవాళీ టోర్నీలో భారీగా పరుగులు చేసి తిరిగి ఫామ్‌లోకి వస్తాడని



అభిమానులు భావించారు. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం రోహిత్ మూడు పరుగులకే అవుట్ అయ్యాడు. ఆయుష్ మాత్రే ప్లేస్‌లో రోహిత్ శర్మ తుదిజట్టులోకి వచ్చాడు. ముంబయి తరఫున ఆడిన చివరి రంజీ మ్యాచ్‌లో ఆయుష్ సెంచరీ సాధించాడు. సర్వీసెస్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను తొలి ఇన్నింగ్స్‌లో 116 పరుగులు చేశాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఆయుష్ ఈ సీజన్‌లో రంజీలో తొమ్మిది ఇన్నింగ్స్‌లలో 45.33 సగటుతో 408 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ ఉన్నది. విజయ్ హజారే ట్రోఫీలో ముంబయి తరఫున తన చివరి మ్యాచ్‌లో 148 పరుగులు కూడా చేశాడు. రంజీ డిఫెండింగ్ చాంపియన్ ముంబయి ఫామ్‌లో లేని రోహిత్ కోసం ఆయుష్‌ను పక్కన పెట్టడం ఏమాత్రం అభిమానులకు రుచించలేదు.

## అండర్19 ప్రపంచకప్.. సూపర్ సిక్స్‌లోకి యువ భారత్..!



మలేషియా వేదికగా జరుగుతున్న అండర్19 వుమెన్స్ టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా సూపర్ సిక్స్‌లోకి ప్రవేశించింది. శ్రీలంకపై 60 పరుగులతో విజయం సాధించింది. మ్యాచ్‌లో టీమిండియా ఓపెనర్ గొంగాడి త్రిష బ్యాటింగ్‌తో పాటు బౌలర్లు సైతం రాణించడంతో బౌలర్లు రాణించడంతో వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసింది. క్లిష్ట పరిస్థితుల్లో త్రిష 44 బంతుల్లో ఐదు ఫోర్లు, ఇక సిక్సర్ సహాయంతో 49 పరుగులు చేసింది. మొదట టాస్ గెలిచిన శ్రీలంక జట్టు బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ ప్రారంభించిన టీమిండియాకు మొదట్లోనే షాక్ తగిలింది. ఓపెనర్ జీ కమలిని 5 పరుగులకే అవుట్ అయ్యింది. ఆ తర్వాత సానికా చల్కే డకౌట్‌గా వెనుదిరిగింది. ఓ వైపు వికెట్లు పడుతున్నా.. మరో వైపు మరో ఓపెనర్ త్రిష లంక బౌలర్లను ఎదుర్కొంటూ బ్యాటింగ్ చేసింది. భారత్ ఇన్నింగ్స్‌లో మిథిలా వినోద్ (10 బంతుల్లో 16), వీజే జోషిత (తొమ్మిది బంతుల్లో 14) చివరి ఓవర్లలో వేగంగా పరుగులు చేశారు. దాంతో నిర్ణీత 20 ఓవర్లలో యువ భారత్ తొమ్మిది వికెట్ల నష్టానికి 118 పరుగులు చేసింది. లంక బౌలర్లలో ప్రముది మేథ్సార, లిమాన్స తిలకరత్న, అసేని తలగుణేకు తలో రెండు వికెట్లు తీయగా.. చమోది ప్రబోధ, నాయక్కర, రష్మికకు తలో వికెట్ దక్కింది. ఆ తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన లంక జట్టు పెవిలియన్‌కు క్యూ కట్టింది. టీమిండియా బౌలింగ్ ధాటికి శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 58 పరుగులు మాత్రమే చేసింది. శ్రీలంక బ్యాట్‌వుమెన్స్‌కు బౌలర్లు ఏ దశలోనూ పరుగులు చేసేందుకు అవకాశం ఇవ్వలేదు. వీజే జోషిత, షబ్నమ్, పారుణిక సిసోడియాకు తలో రెండు వికెట్లు దక్కగా.. ఆయుషి శుక్లా, వైష్ణవి శర్మకు తలో వికెట్ పడగొట్టారు. శ్రీలంక బ్యాటర్స్‌లో రష్మిక 15 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. టీమిండియా ఈ నెల 26న సూపర్ సిక్స్ మ్యాచ్‌ను బంగ్లాదేశ్‌తో ఆడనున్నది. రెండో మ్యాచ్‌ను 28న నెదర్లాండ్‌తో ఆడనున్నది.

## 14,505 క్రికెట్ బంతులతో..

### వాంఖడే స్టేడియంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు



**ముంబై:** ముంబై క్రికెట్ అసోసియేషన్.. గిన్నిస్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకున్నది. వాంఖడే స్టేడియంలో క్రికెట్ బంతులతో .. 50 ఏళ్ల వార్షికోత్సవాన్ని జరుపుకున్నది. స్టేడియంలో 14,505 బంతులతో.. ఫిఫ్టీ ఇయర్స్ ఆఫ్ వాంఖడే స్టేడియం అని రాసింది. దీని కోసం ఎరుపు, తెలుపు బంతుల్ని వాడింది. 1975లో వెస్టిండీస్‌తో వాంఖడే స్టేడియంలో తొలి అంతర్జాతీయ టెస్టు మ్యాచ్ జరిగింది. 14 వేల క్రికెట్ బంతులతో 50 ఏళ్ల వార్షికం సందర్భంగా ప్రదర్శన ఇచ్చారు. ఎంసీఏ ప్రెసిడెంట్ అజింక్య నాయక్ దీనిపై సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. మాజీ ప్లేయర్ ఏకనాథ్ సోల్కర్‌తో పాటు మాజీ ముంబై ఆటగాళ్ల స్మారకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. 1975లో జరిగిన మ్యాచ్‌లో సోల్కర్ సెంచరీ నమోదు చేశాడు. ఆ ఏడాది జనవరి 23 నుంచి 29 వరకు ఆ మ్యాచ్ జరిగింది. స్కూళ్లు, క్లబ్‌లు, ఎన్జీవోలకు చెందిన యువ క్రికెటర్లకు ఆ బంతుల్ని కానుకగా ఇవ్వనున్నట్లు ఎంసీఏ ప్రెసిడెంట్ తెలిపారు.




## సంహితకు స్వర్ణం

**హైదరాబాద్, ఆట ప్రతినిధి :** కాకినాడ వేదికగా జరిగిన 13వ జాతీయ స్కూల్ చెస్ చాంపియన్‌షిప్‌లో రాష్ట్రానికి చెందిన సంహిత పుంగవనం స్వర్ణ పతకంతో మెరిసింది. ఐదు రోజుల పాటు సాగిన టోర్నీలో బాలిక అండర్11 విభాగంలో బరిలోకి దిగిన సంహిత 7.5/9 పాయింట్లు సాధించి టైటిల్ విజేతగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రిశిత రెండో స్థానం దక్కించుకుంది. ఈ ఏడాది ఏషియన్ టోర్నీతో పాటు వరల్డ్ స్కూల్ పోటీల్లో సంహిత బరిలోకి దిగుతున్నది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com